The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదారాబాదు దక్కన్

102309

Golconda Patrika. Hyderabad, Dn.

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౪ ఆంగీరసనామ సం॥ ర జ్యేష్ఠ శు॥ ౭ శనివారము 11-6-32 { సంచిక ౧౧

ఉస్మానియా మెట్రిక్

(విద్యార్థుల యవస్థ)

ప్రస్తుతం మనరాజ్యంలో మెట్రిక్ లేదా విద్య కడసారి మెట్టయింది. యీ గండం గడ తేరంది జీవితాన్ని గడవుటానికి యేమార్గ మవలంభించ డానికీ వీలు లేదు. ఉన్నతవిద్య నభ్యసించేవారి కిది ప్రథమ మెట్టయింది. యిది ప్యాసుకాంది ముంద రికిపోజాలరు. దీనిచరిత్ర కొంచెమిక్కడ వివరించె దను.

ఇదివరకు మిడిల్ ప్యాసుకాగానే ప్రిమెట్రికు మెట్రికు అని రెండేతరగతులుండేవి. ఈ సంవత్స రము మూడుపారాలు చేశారు, నా మెట్రికులో మూడుగ్రూపులున్నాయి. మొదటిది యింగ్లీషు, రెం డవది సెకండ్ లాంగువేజు, అండ్ ఆప్షనల్ మూ డవదిమతము. అయ్యా యిక బాగా వినండి మాకథ! మొదటిగ్రూపులో ప్రోజు, పొయిట్రీ నాన్‌డీటెలు యివి మొత్తము మూడు పుస్తకాలు. రెండుసం వత్సరముల కొకసారి మారును, యిక పొయిట్రి, నేను ఫోర్తుఫారంలో వుండగానే మెట్రికు పిల్లలం దరు ,,టూయియర్స్ అయింది యిక పొయిట్రీ మార్తుంది, మారుతుంది" అనేవాండ్లు అనగా అనగా యీయేడుమెట్రికు అయిదు పొయిట్రీలు తగ్గించి మరి అయిదు క్రొత్తవి పెట్టారు. అందు ట్లో వొకటి ,,ఎలిజీ" అదిచెప్పమని మా టీచర్ని నుగుతే ,,మెట్లాగో మరచిపోయి మీరు బెటా రోయి లేకపొయితే యిది ఎం,ఏ,లో చెప్తారు నేను చదివాను, అని అనేకసార్లు నేవాడు అక్కడికి చెప్ప టానికి తన్నుకులాడేవాడు రానిచోట(Unncoes-sary)అనిఅన్నట్లుకూడాజ్ఞాపకం.

యిక" నాండీటేలు,, యెప్పుడు దొరకినా ఎల్లిగా డు మల్లిని మెత్తుకోపోతోయి పడ్డకష్టాలు పుస్తకా లేగాని, యే మహావీరుల చరిత్రములో యే నీతి దాయక గ్రంథములో దొరకవు మావాండ్లకు యి దేమిటండీ అనిఅడిగితే మీకేమి తెలునునోయి, దీని ఆథర్ పేమస్‌రయిటర్ అంటారు అయ్యా యికను మ్మదిగా ఆలోచించండి మూఇంగ్లీషు ఏ. బి సి. డీ లురాని మాకు ఆథర్ యెట్లాయేడిస్తేనేమి నాల్గు యింగ్లీషుముక్కలు యింత నీతేగా రావాలసింది అ టువంటి పుస్తకాలే లేకపోయినా వా.

యిక బి గ్రూపు. యిది పంచకూళకషాయం క లగూరగంప యిందులో టియాజీ, హిస్ట్రీ జాగ్రఫీ ఉర్దు అప్ష నల్‌స్ (సంయన్సు తెలుగో లేక యిం కేదయినావున్నవి) దీన్నిగురించి వివరంగావ్రాస్తే ఒకపుస్తకమవుతుంది కాబట్టి ముఖ్యమైనవి వ్రా స్తాను.

,,హిస్‌టీ", దీన్నిగురించి వ్రాయాలన్న పైపు స్తకానికన్నా పదిపుటలెక్కువే.

ఇక, సయిన్సు యొకని యమిత పుస్తకంలేదండి వొచ్చేవరచాలొక ప్రోవ,చెప్పె వంతుల్లోకప్రోవ వ్రా అంటె ఎం,ఏ, నోట్సు యిస్తారు. రటాయించ లేక పిల్లలుచస్తారు.

యికచూడండి మానయన్ను చదివేపద్ధతి ఏడిచే వానికండ్లనీళ్లు తుడిచినట్లు తెలుగును ఆప్షనల్‌లో పారవేసినా అంతట్లో వింత ద్రౌపతి పతివ్రతకా దనివొక పుస్తకం చెప్తుంది యేసీయులవిరహా తాపమో యింకొక పుస్తకం యేకున్నది.

యింకా వివరిస్తే వినుగుబుట్టుతుంది యిది యి ట్లావుంచి మూడో దాన్ని ముట్టిస్తాను.

మతమును గురించిన గ్రంథాలుపోయి ,,అ లాక్,, నేర్పె గ్రంథాలు వొచ్చినాయి.

అయ్యా కొంచెము ఆలోచించండి తుదకుచాలి గాని యీకాలంలో యీపంతుళ్లు యీపిల్లలకు అ ఖిలాఖులు నేర్పుతారట జేబుల్లో పానుభోడీలుం చె పంతుళ్లేమిటి!! చేతుల్లోసిగరెట్లుంచే శిష్యులకు అ అఖిలాఖులు చెప్పుట యేమిటి.

చంద్రుడులో చెట్టు మునలమ్మ వున్నదిఅని చె ప్పే మా అమ్మమ్మ మాటిమాటికి యిదిచదువుతు వ్వంటే జ్ఞాపకమొస్తుంది!

మాకండ్లపిల్లు తుడవటానికెందుకా యీవుస్త కమనిపిస్తుంది గీతలుగాని యితర మతగ్రంధములు గానిలేవా అని అనుకొంటాను!

అయ్యా యెన్నివ్రాసినా యెందుకు తెలివితేటలు వృ ద్ధి తరగవుగాని పెరుగుతావి.

ఇక చూడ డీ యెట్లా విద్యాభివృద్ధి అవుతుం దో అందుకేమనరాజ్యములో నూటికి ముగ్గురట విద్యావంతులు! పైకిపుట్టుకు లక్షలరూపాయలు వి ద్యకై ఖర్చుబెడుతున్నారంటారు నిజమే లక్షలు కా దు కోట్లనుకుంటాను! యెందుకంటారేమో

పైరక్తర్ల ప్రిన్స్ వాళ్ల లెక్చరార్ల జీతాలకునవా బుల జాగీర్దార్ల కొడుకులను యితరమందరాల కు పంపించటానికి పాపము పల్లెల్లో పండ్రెండు ఘంటలు పనిచేసే పంతుళ్లనుఖాన పదిరూపాయలే

యిదంతా అబద్ధమనుకుంటారేమో నిజమైన సంగతుల సంగ్రహము. చూస్తె చిన్నచిన్న విష యాలేకాని లాభనష్టాలుగొప్పవి.

కాబట్టి మావిద్యాశాఖవారు దయయుంచియి ట్టివిషయమై శ్రద్ధతీసుకుంటారనుకుంటాను. యిక పాతకాలలు తీశారు కొత్తపుస్తకాలు నియమిస్తా రు కాబట్టి మావిద్యాశాఖకు సంబంధించిన మహా శయు లెవరైన మా గోలకొండచదివితె యిందుట్లో ది యేమంత్రియినా పోకమూలన జ్ఞాపకముంచు కుంటారేమో యని ఆశచే యిదివ్రాస్తున్నాను

బందరు స్వదేశీ ప్రదర్శనము
వే రామదాసు పంతులుగారు
ప్రారంభోత్సవము జరుపుట

మచిలీపట్నం, మే ౫౦: —

పట్టణమందిరమున యేర్పాటు చేయబడిన స్వ దేశీ ప్రదర్శనము ప్రారంభోత్సవము వేమవరపు రామదాసు పంతులుగారు (మాజిస్ట్రేటు కౌన్సిలు సభ్యులు) జరిపిరి. శ్రీ రా. బ ఎస్. హనుమంత రావు పంతులుగారు అధ్యక్షత వహించిరి. రామ దాసు పంతులుగారు తమ ఉపన్యాసమునందు, భా రత దేశము ఆర్థికపరిస్థితులయందు చాల అడుగున పడి యున్నదనియును, మనమందరము దేశీయవ స్తువులనే కొనవలెనని నిశ్చయించి యీఉద్యమ మును తీవ్రముగ కొనసాగించకున్నచో వర్తకవా ణిజ్యముల పోటీయందు నిడ తేరలేమని హెచ్చరిం చిరి.

ప్రదర్శనమునందు బై ఇండియనులీగువారు ఏర్పా టు చేసిరి. అందన్నియు భారత దేశమునందు త యారయిన వస్తువులేగలవు.

శ్రీయుత సుభాష్ చంద్రబోసు గారికి
ఎక్సరే పరీక్ష
జబ్బలుపూరుతో పరీక్షజరుగుట

జబ్బలుపూరు, జూను ౬:.

ఈనెల ౪వ తేది శనివారమునాడు జబ్బలు పూరు బ్రిటీషు సైనిక హాస్పిటలులో శ్రీయుత సుభాష్‌చంద్రబోసుగారి వ్యాధి లక్షణమును కను గొనుటకు ఎక్సరే పరీక్ష జరిగినది.

పల్లెటూరి ప్రజల నివేదనము

చెన్నూరు

(ఒక విలేఖరి)

గ్రంథాలయ వార్షికోత్సవము

శ్రీ కావేరీ వాచనాలయముయొక్క ఏడవ వార్షికోత్సవము మ రా శ్రీ రాయి జగ్ జీవన్ చంద్ బి ఏ తహసీల్దారుగారి యధ్యక్షతక్రింద ౨౮ వ తేది గడచిన గురువారము సమావేశమయ్యెను. ప్రేక్షకులసంఖ్య దాదాపు ౧౦౦ ఉండెను అందుముఖ్యులు మ రా శ్రీ మన్నిఖా సాహెబ్, సర్కిల్ సాహెబ్ పోలీసు, అమీన్ సాహెబ్ కరోడ్గిరి, హెడ్‌మాస్టర్ సాహేబు, రామకృష్ణారావుగారు వకీలు విశ్వనాధరావుగారు వకీలు

కార్యక్రమము

౬—౩౦ గంటలకు సభాకార్యక్రమమారంభింపబడెను ప్రధమమున బాలురు దైవప్రార్థన మొనరించిరి తరువాత కార్యదర్శిచే సంవత్సర నివేదిక (రిపోర్టు) చదువబడె ఆనంతరము "బాల్యవివాహము" అనువ్యాసము వి గీ రాం గారు బాగుగా చదివిరి రామాచారిగారి దహగామ ష్ణశాస్త్రిగారియొక్క ఉపన్యాసముల తరువాత అధ్యక్షులు ఉర్దూభాషలో కడువిపులముగా సుమారు ౧ గంట ఉపన్యసించి ప్రేక్షకులను ఆనందపఱచిరి రాబోవు సంవత్సరమునకు కొన్నికలు జరిగెను ఎం వి మాధవరావుగారిచే గ్రంథాలయపక్షమున ప్రేక్షకులకు కృతజ్ఞతాభివందనము లర్పింపబడెను ఆపై తాంబూలాది సత్కారములతో సభముగిసెను

భద్రాచలం

(స్వకీయ విలేఖరి)

శ్రీజటప్రోలు సంస్థానంవారి వాగ్దానము

గత మాఘమాసములో నిచ్చటికి యాత్రగా విజయముచేసిన శ్రీజటప్రోలు మహారాణీవారు శ్రీరాములవారి సన్నిధిలో మిక్కిలి లోటుగానున్న నీటిపంపులు నేర్పాటుచేయుటకై రు 1500లు అడ్వాన్సుగాయిచ్చి, సదరు పంపులు స్వామివారి చిత్రకూటమంటపము ప్రక్కనగల బావిలోనుంచి యేర్పాటు చేయుటకై అయ్యెసొమ్మంతయు నిత్తుమని వాగ్దానమొనర్చిరి ఈసొమ్ము దేవస్థానం అమీన్ గారి మారీఫత్తు వేయబడినది శ్రీరాణీగారిచ్చటనుండి వెళ్లినవెంటనే యొక యింజనీరు నంపించి కావలసిన సామానులకుకూడా జాబితా తయారుచేయించిరి ఈ కల్యాణమువరకే యీ పని జరుగునని అందరును ఆశపడిరి కాని యెందుచేతనో యింత వరకును పనులు ఆరంభమేకాలేదు

ఇదివరలో నొకభక్తుడిట్లే యీ పంపుల నేర్పాటుచేయుటకై యెందరినో యాచించి చాలాసామానులనుగూడా సంపాదించినను దేనిదారి యదియేపోయి తుదకేమియు జరుగలేదు కాన యీమారైనను యట్లుగాక సత్వర కార్యసిద్ధికై ప్రజలు సర్వదా శ్రీరాముని వేడుచున్నారు

శ్రీగోదావరీ పుష్కర ప్రవేశము

ఇదివరలో యీ పుష్కరములకు యాత్రికులు రాజమండ్రికేగుచుండిరి భద్రాచలమునకు ప్రయాణ సౌకర్యము లంతగాలేకుండెను. కాని ప్రస్తుతము భద్రాచలం రోడ్డు స్టేషన్ నుండి మోటారుబస్సులును, రాజమండ్రినుంచి లాంచీలును విరివిగా నేర్పడియున్నందున కెందరో యీమారు పుష్కరమునకు భద్రాద్రి యాత్రచేయుటకే నిశ్చయించిరి ముఖ్యముగా నిజాంరాష్ట్రప్రవాసులు రాజమండ్రికేగాక భద్రాద్రికేగుటవలన మనిషి ౧ కి రు ౧౦ ల సుమారు రైలు ఖర్చులు లాభమగును ఆవులోను రాజమండ్రిలో జనసమ్మర్దము మిక్కిలి హెచ్చుగుటవల్ల కలిగే మ్యునిసిపాలిటీవారి జుల్మపన్నులు, హెచ్చగు నింటయద్దెలు, కలరా మొదలైన నిట్టిబాధ్యములు యిట్టివేమియును భద్రాద్రిలో తటస్థింపవు కొన్ని విఘ్నములగువారలు తప్పక యీమారు భద్రాద్రియందే పుష్కరస్నానము లొనర్పుటకై యాత్రచేయుట మిక్కిలి యుచితమగునని జనులు తలంచుచున్నారు

కేతిరెడ్డిపల్లి

(ఒక విలేఖరి)

మోటారు ప్రమాదము

తాలూకా షాబాదులో చేరిన బాలానగర్ అను గ్రామ సమీపములో రోడ్డుపైన ౪౧ వ మైలురాయివద్ద జూన్ వ తేది బుధవారం రోజు సాల్గు గంటలవేళ హైదరాబాదునుండి కొత్వరంపేట అను గ్రామమునకు వక లారింగు కారు వెళ్ళుచుండగా మార్గమధ్యమున దారితో లగి కారుయందు అపాయము అక్రమముగ వ ఇతర సామానులు పల్లి దేవరునకు గాయములు తగిలినవి బాలానగరం రక్షకభటవర్గమువారు పంచనామాచేసి గాయములు తగిలినవానిని ఉస్మానియా గంజు హాస్పిటల్ కు పంపిరి

కాజీపేట కరీంనగరము మోటరు

నైజాము స్టేటురైల్వే వారి హైదరాబాదు మొదలగు స్థలములలో మోటారులు నడిపినప్పటికి మానాసలీ వలన కరీంనగరము పెద్దపల్లి వగైరా మోటరులు ప్రైవేటు కంపెనీవారే ఇంకా కొంతకాలము నడుపునరని వినుటవలన యీ ప్రదేశముల ప్రజల కెంతయో ఆశాభంగము కలిగినది బ్రిటిషుఇండియాలో రూపాయికి సమారు 40 మైళ్ళు పోవచ్చును సామానుకు చార్జి అసలేలే ఇక్కడనో కాజీపేట నుంచి కరీంనగరమునకు 48 మైళ్లే యినప్పటికి రు ౩80 టిక్కెటుకు తీసుకొనుటయేగాక ౯ సేర్ల పావలాచొప్పున సామానుకు తీసుకొందురు పదిశేర్ల [illegible] వున్నది ప్యాసింజరు సామాన్యముగా ఒకచిన్నపెట్టె పక్కచుట్టు వెంట తెచ్చుకొనును దాని బరువు సామాన్యము మప్పది శేర్లుండును అటువంటప్పుడు టిక్కెటు [illegible] రూపాయి కట్టవలెనని ఫ్రేంటుంది 48 మైళ్లకు 4 రూపాయలగును దీనిని బట్టి బ్రిటిషు ఇండియాలోకన్న ఇక్కడ మోటరుకిచ్చు నాలుగురెట్లు యక్కువగిలను తెలియుచున్నది, మాకీ పది శేర్లు యిచ్చుటకన్న ఎక్కువచుట్టపోయి 20 శేర్లు యిచ్చిన బాగుండును ఇదిగాక మైలుకు ఆర చాల యెక్కువగానున్నది 8 పాయిలు [illegible] మొక విషయమేమన మోటరు ఊరుబయటగా వెళ్లి టపాఖానా దగ్గిర ఆగును కాని టపాఖానా ఊరిబయట వున్న [illegible] పోలీసుకు చాల యిబ్బంది [illegible] బయటనుంచి వచ్చి టపాఖానావద్ద ఆగిపోకున్న ఊరినుంచి వెళ్లితే చౌరాస్తాలొద్ద ఒకటి రెండు గోట్లు [illegible] ప్రజలకు సౌకర్యముగా నుండును మరియొక టిక్కెటు చార్జి చాల యెక్కువగా [illegible] తగ్గించవలసి యున్నది ఈ విషయములన్నియు ఒక కాజీపేట మోటరును గురించి వచేకొవు అన్ని మోటరుల [illegible] యిదేవిధముగానున్నది కంపెనీ డైరెక్టరులు యీ విషయములందు శ్రద్ధతో విలకింతురని నమ్ముచున్నాము [illegible] యీ విషయమున శ్రద్ధ మాపవలసినదని [illegible] ముఖ్యముగా ప్రజల ఆందోళన మా విన్నపము [illegible]

భువనగిరి

(స్వకీయ వి[illegible])

సోమేశ్వర ప్ర[illegible]

ఈ యూరికి పడమర [illegible] వెనుకనున్న శివాలయము కొందరి భక్తులయొక్క [illegible]మైన ప్రయత్నము వలన మంచి యభివృద్ధి గాంచుచు [illegible] చుట్టుప్రాకారమును మంటపము ఈ లోపలనే నియారు [illegible] గచ్చుపని జరుగుచుండె [illegible] యున్నది. [illegible] మహిమగూడ దినదినము అభివృద్ధి బొందుచున్నది. అప్పుడప్పుడొక పెద్దసర్పము వచ్చి లింగమూర్తి చుట్టుచుట్టుకొని యుండును ప్రజలు ఆ సర్పమున కేమాత్రమును భయపడరు ఆ సర్పము గూడ ఎంతమంది యున్నను లెక్కగొనక నిర్భయముగా ఆలయములోనికి వెళ్ళుచుండును. ఈ లోపల వేరొక వింత తెలియుచున్నది అర్థరాత్రి వేళ ఎవ్వరో అదృశ్యాచారులు వచ్చి శంకరుని పూజించి వెళ్లుచుందురట క్రీయుల భక్తులు రామారావుగారును ఆలయమునందె నివసించు అంతయ్యగారను సాధుమూర్తియును అప్పుడప్పు డర్ధరాత్రి వేళ గర్భాలయము లోన ఘంటానాదము స్పష్టముగా వినిరట అచ్చటికి [illegible] చూచుటకు కెవ్వరును లేరట అప్పుడప్పుడే అభిషేకము చేసినట్లు అచ్చట నీళ్లు మాత్రము పడియుండెనట ఇది మహాచిత్రమని అందరును తలంచుచున్నారు

సంతానమిచ్చు పీర్లు

ఇచట రెండు పీర్లపండుగులు జరుగును. ఒకటి పెద్ద పీర్లపండుగ రెండవది చిన్న పీర్లపండుగ దీనినే కాడిపిర్లపండుగయని యందురు ఈ రెంటియందును ముఖ్యముగా సాల్గొనువారు హిందువులే పంచములును, చాకలి, మంగలి, కాపులు వైశ్యులును తమ తమ పిల్లలను ఈ పండుగ దినములలో పక్కిరలను జేయుదురు యువతులు తమకు పిల్లలు కొనలయునని పీర్ల నెత్తుకొనువారి పాగముల [illegible] యింతురు పిల్లలుగలవారు తమ పిల్లలకు ఏట్టివ్యాధులును రాకూడదని పీర్లయ్యకాళ్లపై బడవేసి దక్షిణలిచ్చి నెమిలికట్టలతో తూడ్పింతురు కొందర పిల్లలను పీర్లమీదినుండి దిగదూడుపుగా త్రిప్పుదురు కొందరు ఊనుబెల్లము పులగము ముద్దలను ఫా[illegible] ఇప్పింతురు ఇట్లు నానావిధముల గొలచువారు హిందువులే విగ్రహారాధన కూడదని ఖండనమండనజేయు హిందూసంఘ సంస్కర్తలు ఈపీర్ల నారాధించు దురాచారము నేల మాన్పించరో?

మాట ప్రాఖ్యాన

అయ్యా! తహసీలు ఖమ్మంనుండి తారీఖులేని తీరుమానము ౪౧ ఫసలీ నాడీక్రింద శ్రీముఖము పంపబడినట ఇందలి గులాబీ తెనుగు ఉన్నట్టున్నట్లు ప్రచురించ గలరని మనవి

బనాం ముకద్దం పట్వరియాన్ తాలూకె హాజా నాకు తెల్పబడుచున్నదేమన తాలూకె హాజాలో వున్నకొన్ని గ్రామములలో అంజుమన్ కోయం [illegible] నిరు [illegible] చేయబోవుచున్నరు కాని యద్విషయమైన అంజుమన్ కమెటి తెలియుటకుకాను మరియు పటేలు పట్వారిలు కూడా యిట్టి విషయమయి తెల్పుటలేదు కిన్నూ యీ హుకుం జారీచేయనైనది కమెటలో యెయెహుందేదారులు తెలుపునో సవిస్తరముగా వ్రాసి తహసీలు దిఫ్తారట చెసెది యింకొకివేయమయి తారీకు కమెటియందు జరుగు విషయములెమి చెయబడుటకు కారణ మెద్ది యిందుకు విరుద్ధముగ చెసినయెడల సక్తు తిదారుక చేయబడును,

మొసన్న గిర్దావరు సాహెబ్ గారి తా॥ హజూరు వ్రాసెది యెమనగా సదరు విషయమై యి వకరొక్క రెండువారములలో ముగత్తయి చెసి పంపించెని వర్నా సక్తు తిదారుక చేయబడును ఫక్త

బొంబాయి అల్లరులు

ఆదివారము సాయంత్రము తిరిగి ఆరంభ మగుట

బొంబాయి జూన్ ౫ —

వి [illegible] ముగిసిన తిరిగి అల్లర్లారంభమాయెను ముసల్మానుస్త్రీలనొక హిందువును వెనుకనుండి పొడిచిచంపిరి ఆ మట్టిప్రక్కల వారి 7 గురుహిందువులకు దెబ్బలు తగిలెను సాయంత్రము సాందుహర్స్టు రోడ్డులో ఇర్వురు ముసల్మానులను తిన్నిరి కెడ్వాడీలో ౩ గురు హిందువులకు దెబ్బలు తగిలెను రా౹ 9 గంటలకు గోల్‌పీఠనాలు బజారులకును అల్లరి ప్రాకెను గోల్‌పీఠా దేవాలయముపై ముసల్మానులు పడినారని వినిరి గలిగినను హిందువు లాటప్రోగయిరి పోలీసులువచ్చి వారి చెదర్చిరి ప్రక్కన మేడమీద నున్న ఏడేండ్ల హిందూబాలికను నెంపమీద గుండు రాచికొనెను

ఈదినమున ఒకెసు గచ్చిరి 12 మందికి దెబ్బలు తగిలెను 32 మంది అరెస్టు [illegible] పాయిన పెలలో అల్లరుల లో ఒకడు [illegible] ఇర్వురు సర్వులు అనుస లో [illegible] యించిరి కొందరు ముసల్మానులను అల్లరులసందర్భమున శిక్షలు విధింపబడెను

రైతుమహాజన సభ

అధ్యక్షకోపన్యాసము

సభాసదులారా!

మీరు ఏయాధిక్యతలేని యొక సామాన్యుడనగు నన్ను ఈ సభను అధ్యక్షత వహించుటకు కోరి గౌరవించినందుకు నేను తగకపోయినను మీ కోశాఖంగము కల్పింపజాలక అంగీకరించుచు మీకు కృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాను.

సమావేశ కారణము

నేడు మనమిచట శ్రీమన ప్రభువుగారికి ఆబీకిస్తు నాల్గవవంతు పైకము మాఫీయుత్తరువు దయచేసినందులకు కృతజ్ఞత తెలుపగలందులకై కూడియున్నాము. భగవంతుని దయలేనప్పుటవల్ల మూడు సంవత్సరములనుండి క్రమముగా పంటలు తగ్గనలయ్యె యిబ్బందుల పాలగుచుంటిమి. నిరుడుమనస్థితి మరింత సోచనీయస్థితియైయుండెను. ఆవిషయమును ప్రభుత్వము వారు తెలుసుకొని గిర్దావరీకిస్తువాయిదాను పొడుగించి నెమ్మదిగా వసూలుచేయుటకు యుత్తరువుల నొసగియుండిరి. అందువలన రైతులు తమ పంటధాన్యములను పంటదినములను సిస్తులకయమునకు అరుమూడుగా అమ్ముకొని చెడిపోకుండ కాపాడదలచిరి గాని క్రిందియధికారులీ యుత్తరువులను సకాలమునకు గ్రామోద్యోగులకు సహితము తెలియనీయకపోవుటచే చాలాచోట్ల మాముూలు ప్రకారము వసూలు చేయుట సాగించి జప్తీలుచేసి బాధించిరని తెలుపుటకు విచారపడుచున్నాను. మరల ఆబీకిస్తు సహా యీట్లే నెమ్మదిగా వసూలు పరచుటకు శాసించినను క్రియానుష్టానము శూన్యమైనది. మరల యీ సంవత్సరము సకాలములు నాటినపిమ్మట వర్షములు యెక్కువైనందున కొన్ని యెడల బొట్లలోకిపోయి పూసతేర తాలుయెక్కువై దగాపంటలు అయ్యెను, లేటాకములు గిండ్లుపడి పైరు ఎండిపోయి రైతులకు లాభము కలుగలేదు. ధాన్యమునకు ధరలుగూడ లేక రైతుకు డబ్బుపుటక ఫలించిన ధాన్యమును ఖట్టి ౧కి రు. ౩౦-౦-౦ నుండి ౩౩-౦-౦ హాలిలచొప్పున విక్రయింపవలసి వచ్చుటవల్ల విత్తనములు నాట్లు కిరాణాండ్లకూలీలు ఇట్టి ప్రయత్నముల మొదలగు వానికి కొఱకు క్రయములను ౧౧ కి రు. ౫౫-౦-౦లు సామాన్యముగా అగుచున్నప్పుడు యిగిపోగా సర్కారిశిస్తు రు. ౧౫ నుండి రు. ౧౭ల వరకు కట్టవలసి వచ్చుచున్నది. ఈ సంవత్సరము ఫలితాంశము యెకరమునకు రెండుమూడుమణుగులు పండునది. దాని కంతు రప వసూలుకు సగటున పంటలు లేకున్నప్పుడు క్రయభాగములు పోయి సర్కారిశిస్తును భరించుటకు రైతు ఏసాటి శక్తిమంతుడుగా నున్నాడో యూహింపవచ్చును. ఇట్టివిషయముల్ని పరిస్థితులను తెలుసుకొని ప్రభుత్వమువారు శిస్తునకు ఒకసారి ఫిరిలులేని సమయమున నిర్ణయించిన రైతులు ఆలువుసలువులను అమ్ముకొని చెడిపోయెదరను తలంపున ఆబీకిస్తు నాల్గవవంతు రకమును అపుడల చేయుటకు యుత్తరవును ప్రసాదించియుండిరి. అట్టియుత్తరవులను త్వరగా అమలు జరుపుటకు క్రింది యధికారులను హెచ్చరించినను ఆయుత్తరవులను అవి రైతులను తొందర పెట్టి నష్టపెట్టక మానలేదు. ఈ విషయములు కూడా నానాముఖముల ప్రభుత్వమువారికి తెలియబడినది. పిమ్మట ఆకారం పూర్తిగ మాఫీచేస్తు ఆబీలో వసూలుచేసిన రకము ముజరా యిచ్చునట్లు యుత్తరవుల నొసగినారు. రైతులకు అత్యంతోపయోగమగు యీ యుత్తరవువలన అధికారుల దృష్టిలో ప్రాముఖ్యమైనదిగా తోపకపోవుటచేత కొన్నిచోట్ల గ్రామోద్యోగులకు నేటివరకును హుకుముల నందజేయక పోవుటవలన కడుశోచనీయముగా నున్నది. మన ప్రభువుగారి కాలమందే ప్రాజక్టులు వృద్ధిచేసి యుత్సాహమున వెచ్చించుచున్నారు. ఇటీవలనే నిజామసాగరు పాలేరు వగైరా ప్రాజక్టులనునిర్మించియున్నారు. ఇకముందు తుంగభద్రా కృష్ణానదులకుగూడా ఆనకట్టలు కట్టించుటకు గాను కోట్ల రూప్యముల వ్యయపరుచుచున్నారు. వ్యవసాయాభివృద్ధికి అవసరములగు నెన్నియో సౌకర్యముల నొసగుచూ రైతుల క్షేమమును కోరుచున్న మన ప్రభువుగారికి మనము కృతజ్ఞత తెలుపవలసియున్నది.

ఈ నాల్గవవంతు ఆపుడల సహాయము మాఫీ యుత్తరవు లన్నియు సరిగా పరిపాలించబడవలెనను గ్రామోద్యోగుల హుకుముల ద్వారానునను రైతులు సరిగా లాభించునట్లు చేయవలసియున్నది. యీ తాలూకాలో కొందరు గ్రామోద్యోగులు కొన్ని పత్రికలలోను యీ హుకుముల సంగతి తెలుసుకొని, రైతులకు బోధించి కొంతలాభమును కలుగజేసిరి. ఈ విషయమే క్రిందియధికారులు వారిపై శాసించెను

ము బోధించుచున్నారని అసత్యపు రిపోర్టులు చేయుటయు జనాబు పోలీసు సూపరింటెండెంటు సాహెబుగారు వచ్చి విచారించి వారు నిర్దోషులని చెప్పి పోవుటయు అందరికి తెలిసినవిషయమే. మతతత్వ విజ్ఞానత్వముకంటె రాజకీయ గహనరహస్యముల నెరుంగుట సామాన్యవిషయముకాదు. అందువలన మన నిజాంరాష్ట్రమున నాటికి ముగ్గురు విద్యావంతులకంటె యధికులులేనప్పుడు వేయింటికి ...నను రాజకీయతత్వ విజ్ఞానమెరింగిన విద్యాసమర్థులుండబోరు. అట్టియెడ యీ సరిహద్దులకంటెయున్న నందిగామ పుసుపూరు తాలూకాలలో యేయజ్ఞత లేక నిర్దాణముగా నున్న వడు ద్వా కంటెయున్న మన రాష్ట్రమునందు అసహాయోగ విజృంభణమున కెట్లు యవకాశము కలదు. అదియునుగాక మనది కేవలము స్వదేశరాష్ట్రము మన ప్రభువు స్వదేశీయుడు. గాన మనకు అసహాయోద్యమము అవలంబించవలసిన యవసరమేమి. ఇక్కడి ప్రజల కాయున్నత రాజకీయతత్వము ఎట్టుతలకెక్కగలదు. ప్రశాంతముగాయున్న నిచ్చటిప్రజలపై క్రిందియధికారులు అబద్ధపు రిపోర్టులనుచేసి మన ప్రభుత్వమును అప్రతిష్టపాలుచేయజూచుట చాల విచారకరమగు సంగతి. ఇపుడు పడిపోయినధరలు ముందు వృద్ధియగునను యాశకూడలేదు. మనదేశపు బియ్యముకంటె రంగూను జపానునుండి వచ్చు బియ్యము తక్కువధరలకు దొరుకుచున్నవి. ఇపుడు మనదేశమునకంటె ఇతరదేశములందు పంటలు హెచ్చుగా పండుచున్నవి. గాన ఈ నాల్గవవంతు మాఫీని శాశ్వతముగా నుంచుటకు మనమిపుడు మహాఘనత వహించిన నిజాంప్రభువుగారిని ప్రార్థించవలసియున్నది. రెండవవిషయమేమన భావులక్రింద మాగాని సేద్యముగూడ స్వాకాయకష్టముతోనే నెరవేర్పబడుచున్నది. చెరువులవలె భావులను ప్రభుత్వమువారు బాగుచేయించుటగాని మోటనిర్మాణము మున్నగువానిలో సహాయము తోడ్పడుటగాని లేక కేవలము రైతుకాయకష్టము పైననే నీటిని సప్లయి చేసుకొని పంట పండించుకొనుచున్నారు. అట్టిభూములపై నీటితీరువ తీసివేయగలందులకు మనము మన ప్రభువుగారిని ప్రార్థించవలయును.

అంత్యోపన్యాసము

అనేకస్థలములయందు కృతజ్ఞతా సభలకు సంయుక్తము కొందరు తాలూకాదార్లు ఇజాజతు యివ్వలేదని వినియున్నాము. అట్టియెడ మన అవ్వల్ తాలూకదారు సా౹౹ గారు ఈ మహాసభకు అనుజ్ఞ ప్రసాదించినందులకు కృతజ్ఞత తెలుపవలసియున్నది. పల్లెటూరుదైనను సభను జయప్రదముగా కొనసాగించి అధులమగు మమ్మాదరించిన ఆహ్వాన సంఘము వారికి కృతజ్ఞత తెలుపుచున్నాడను.

ఆహ్వానసంఘాధ్యక్షుని ఉపన్యాసము

మాచేనాహ్వానింపబడిన సభాసదులెల్లరకు వినయపూర్వక విజ్ఞప్తి.

రైతుసోదరులారా!

మా సంఘాహ్వానమును మీరంగీకరించి మాయందు ప్రేమ విశ్వాసములతో మా సభకు వచ్చెంచి అజ్ఞానాంధకారములో మునిగియున్న మా రైతువర్గమునకు విజ్ఞానాభివృద్ధి కలుగజేయుటకు ప్రయత్నప్రయాసలకోర్చి సుదూరగామము నుంచి తరలించి ఆదరభావముతో విచ్చేసి మాసభ నలంకరించి నందుకు మా రైతువర్గ పక్షమున మీకందరకు కృతజ్ఞతాపూర్వకముగా వందన మాచరించుచున్నాను. యీ సంవత్సరం రైతులయొక్క ఆర్థికస్థితి విచారించియు రైతులకు డబ్బుపుట్టక ధరలు మాంద్యమై ప్రభుత్వమునిస్తుగూడ చెల్లించుటకు శక్తిలేక మలమల మాడుచు దుర్భరస్థితికి పాల్పడిన రైతులయొక్క కష్టనష్టములను విచారించి రైతులకు సిస్తునందుపాయములు చేయదలంచి దయామయులగు మన ప్రభుత్వమువారు ఆబీకిస్తులో నాల్గవ భాగము మాఫీయిచ్చినందుకుగాను సంతోషపూర్వకముగా శ్రీ ప్రభువుగారికి మా బీదరైతుల పక్షమున కృతజ్ఞత తెలుపుటకు ఒక బహిరంగ సభ సమావేశ పరుపదలచి ఆలీజనాబు అవ్వలు తాలూకదారు సా౹౹ వరంగల్ గారికి సెలవుకోరగ దరఖాస్తు యియ్యగా సెలవుయిచ్చినందుకు వారి రెంతయు ప్రశంసనీయులు. ఇక మన ప్రభువుగారు మనకు చేసిన కొన్ని మహోపకారముల వర్ణనజేస.

మహాఘనత వహించిన నిజాంప్రభువులగు నవాబు మీర్ ఉస్మానలీఖాన్ బహదూరువారు పట్టాభిషిక్తులయినది మొదలు ప్రజలకు యెన్నియో మహోపకారములు చేసిరి. వీరు ప్రజల శ్రేయోభివృద్ధికొరకు ఎన్నియో పాఠశాలలు స్థాపించి విజ్ఞానాభివృద్ధికై విద్య నలవడజేసిరి. మన ప్రభువరేణ్యుల కాలమందే సాగరు ప్రాజక్టు నిర్మించి వేలయకరములు సాగు అవునట్లుచేసి ప్రజలయొక్క కష్టములను బాపద్రోలిరి. ఇంకెన్నియో అనకట్టలు కట్టించిరి. మనరాష్ట్రములో పెద్దది అగు నిజాంసాగరు ప్రాజక్టు మిక్కిలి సందర్శనీయోగ్యమై యొప్పారుచున్నది. మన ప్రభువుగారి కాలమందే వ్యవసాయశాఖను నిర్మించి పూర్వపుపద్ధతులను మాన్పించి నవీనపద్ధతులతో వ్యవసాయముచేయుటకు తగిన క్రొత్తపరికరములు అనగ ఇనుపనాగళ్ళు ఎరువు మొదలగునవి సరఫరాచేయుచున్నారు కాని అట్టి మహోపకారమును మనము గ్రహించక పూర్వపద్ధతులనే పట్టుకొని ప్రాకులాడుచుందుము. ఇది యెంతయు శోచనీయము ఇంకొకమాట చెప్పి మామాటలు విరమించెదను ప్రభుత్వమువారు ఆబికిస్తులో నాల్గవభాగము మాఫీచేసి కీర్తి గాంచిరిగాని దేవుడువరమిచ్చినను పూజారి వరమివ్వడను సామెతగా పటేలు పట్వారీలు ముజరాయివ్వక లెక్క తయారుచేయుట కష్టమనియు టిమ్మదార్లకు కొష్టకారకు ముజరా యివ్వబడదనియు యెన్నియో కబురులుచెప్పి రైతులను బాధపెట్టినందున మా కెంతయు విచారమగుచున్నది. రైతుల శ్రేయమే తమ శ్రేయమనియు రైతుల సౌఖ్యమే తమ సౌఖ్యమనియు ప్రజానురాలముగ పాలించుచున్న ప్రభువరేణ్యులు మిక్కిలి ప్రశంసాపాత్రులు కాని రైతులకు సరిగా ముజరా ఇవ్వని పటేలు పట్వారీల చర్యలను మా సంఘమువారు నిరసించుట అతిశయోక్తిగాదు మరల మాప్రభువుగారిని మిక్కిలి కొనియాడుచు కృతజ్ఞతపూర్వకముగ మా రైతులందరి పక్షమున వందన మాచరించుచు నేను వారందరికిగూడ వందన మాచరించుచు విరమించుచున్నాను. నామాటలకు సభవారు నవ్వకుందురుగాక

కరీంనగరము

ఉస్మానియా పబ్లికు లైబ్రరి

ఇది సర్కారు లైబ్రరీ అయివున్నది. దీనికి కొంత కాలముక్రిందట వేయి రూపాయిలు గ్రంథములు కొనుటకు యివ్వనైనది. ఇదిగాక నెలకు 25 రూపాయలు. సర్కారి గ్రాంటుకూడ కలదు. ఇదియునుగాక చాలమంది ఉద్యోగులు దీనిలో చందాదారులై యున్నారు. కాని దీనిని నడుపుటకు కమిటీ యేదియులేదు. హైస్కూలు హెడ్మాష్టరుగారు దీని యింతెజాం చేయుచున్నారు. ఇచ్చటికి బొంబాయి క్రానికలు, రహబరు, రహేమా, సుభేదక్కన్, మదీనా, హమ్దర్దు మొదలగు దినపత్రికలును, ఇండియన్ రివ్యూ, మాడర్న్ రివ్యూ, హిందుస్థాన్ రివ్యూ. ఉస్మానియా కాలేజిమ్యాగజీను. నిగార్, అలంగీరు, వాయజు, అదబిదున్యా మొదలగు సంచికలు తెప్పించబడు చున్నవి, కాని రెండువారములనుండి బొంబాయి క్రానికలు పత్రిక రావడములేదు. తెనుగు పత్రికలు లేవు. వెయిరూపాయల గ్రాంటులోనుంచి కొన్నిరూపాయలకు ఉర్దూ వ అరబ్బీ గ్రంథములు తెప్పించనైనది పిదపమునక్కడదే ఒకబ్యాటుమెంటను కోర్టుకలను దీనిని సామాన్యముగా స్కూలు విద్యార్థులే ఉపయోగింతురు. లైబ్రరీ సామాన్యముగా నాలుగు మొదలు 8 గంటల వరకు తెరచియుంచవలయును. కాని యండాకాల మైనందున 4 గంటలకు వచ్చుటకు చేతగాక జవాను గ్రంథాలయము ఒక్కొక రోజున 5-30 గంటలదాక తెరువడు సామాన్యముగా ఏడుగంటలకే మూయును. ఇంత తొందరేమిని ... లేకనును లేక ముందుగా రాలేకపోలేవాయని ప్రశ్నించును. హెడ్మాష్టరుగారు గ్రంథాలయము నెడ యెక్కువ శ్రద్ధతీసుకొనునట్లు కనపడదు.

ఈ గ్రంథాలయము సామాన్యముగా విద్యార్థులకే ఉపయోగమునకు వచ్చుచున్నది. ఉర్దూదినపత్రికలను చదువుటకు వకీల్లు యితరులుకూడ రోజు వచ్చుచుందురు, అటువంటప్పుడు విద్యార్థుల కర్థముగాని యింగ్లీషు సంచికలేలనో తెలియుటలేదు. ఇంగ్లీషు తెలసిన ఉద్యోగస్థు లెవరును అక్కడికి చదువుకొనుటకు వచ్చినట్లులేదు. అదియునుగాక ఒక్క హైదరాబాదువే నాలుగైదు దినపత్రికలు తెప్పించుటెందులకో తెలియదు. ఇన్ని పత్రికలు తెప్పించి వచ్చుటకు మఫీరెందులకు తెప్పించుటలేదో అసలే తెలియటలేదు ఇటువంటి కొన్ని పత్రికలు తగ్గించిన తెనుగు పత్రికలు కొన్ని తెప్పించుటకు వీలుకలుగును. ఇచ్చట యే పదిమందో తప్ప తక్కిన వారందరు తెనుగే మాతృభాషగా గలవారై వున్నారు. హిందూ మహమ్మదీయులందరు చెల్లించిన రకము ఒకభాషాభివృద్ధికే వినియోగించుట యే ప్రభుత్వమునకును సాటిగాదు నాయకులీ విషయములో శ్రద్ధవహించవలసియున్నది. ఇక్కడ నీది అప్పుడైనను పెట్టదనెడి సామెత నిజమేయైన తెలుగు భాష యొకటి కలదాయని యడుగువారు ఆంధ్రులు శ్రద్ధ చూపనిచో వారిభాషాభివృద్ధికి తోడ్పడకపోవుట స్వతస్సిద్ధము ఈ విషయమై స్థానికాంధ్రు లేపాటి శ్రద్ధవహింతురో చూడవలసియున్నది.

(సి లేఖరి)

మహమ్మదీయులకు షౌకతాలి ప్రబోధన

"సిద్ధముగా యున్నపుడే యుద్ధము చేయుడు"

"రక్తమునందు పోట్లాడుచుండుట"

మనవంశ పారంపర్యము

హిందూ మహమ్మదీయ వైరములను పెంచుటకు షౌకతాలిగారు సల్పుకృషి వెనుక టి కాన్పూరులో సంఘాధ్యక్షుడుగా నుండిన పుడు చెప్పిన "కంటికి కన్ను పంటికి పన్ను" పద్ధతి స్ఫురించుచున్నది. అప్పటినుండి వీరు మహమ్మదీయులను కాంగ్రెసు పక్షావలంబులగు మహమ్మదీయులను హిందువులతోడ ద్వేషమును ఎడతెగకుండ పత్రికలద్వారా ఉపన్యాసములద్వారా పురికొల్పుచుండెను. రాత్రింబగళ్లు ఉద్రేకమైనటువంటియు విషకరమైనటువంటియు వ్యాసములను వ్యాపింప చేయుచుండెను. ఏప్రిల్ మాసమున దాదర్‌లో నొక ముసల్మాను చంపబడుట వీరికి మంచి ఆధారమాయెను.

ఈ సంక్షోభము దాదరులో జరిగిన తర్వాత షౌకతాలిగారు 'ఖిలాఫత్' దినపత్రికలో సంపాదకీయమునందు వ్రాసిన యీక్రింద కనుబరచిన వ్యాసముల వలన వారికెట్టి యుద్దేశ్యము అభిప్రాయమున్నదో తెలియుచున్నది.

పదివేలమంది వాలంటీర్ల గోరుట

"ప్రియుని మరణఉత్సవమును మహా వైభవముతో జరుపవలెను" అను శీర్షిక క్రింద షౌకతాలిగారు యీక్రింది విధముగా వ్రాసిరి.

"ఇది ఎందులకు జరిగెను" ఇందుకు ఎక్కువవివరించ అక్కరలేదు. "హిందూ సంఘము విప్లవముల కడంగినది. ఆంగ్లేయులతో పోట్లాడుటచే కొంచెము ధైర్యవంతులైరి. కొందఱు బుద్ధిమాన్యులగు మహమ్మదీయులు యీ హిందువులలో చేరుటచే మరికొంత ధైర్యవంతులైరి. మహమ్మదీయులనగద్రొక్కుట కవకాశమునకు నిరీక్షించుచున్నారు హిందువులుగాని ఇస్లాంమత తెగల విరోధులుగాని యీయుద్దేశ్యమునందు గెల్వక్కరని భగవంతుని తలంపు.

హుసేన్ హత్య నిజముగా అజీద్ హత్యయే. కరబాల తర్వాత ఇస్లాం మతమునకు పునర్జన్మము గలుగును అని మౌలానా మహమ్మదలీగారు చెప్పియుండిరి.

(మహమ్మద్ మనుమడు హుసేన్ గారిని అజీద్ చంపించెనని యు అందులకు మహమ్మదీయులు ప్రతిసంవత్సరము మొహరం నెలలో దుఃఖతురనుటకు పోల్చిరి.)

"మరియొక కారణము ముస్లింసర్బ్బలమే ఇదివరకుండినట్లు కావలసినంతమంది వాలంటీర్లుండినచో యిట్టిది సంభవించియేయుండదు. మహమ్మదీయులందఱు ఒక్కసంఘము పక్షమునే వ్యవహరించినచో మహమ్మదీయుల రక్తము యీవిధ మున స్రవించియుండదు"

మహమ్మదీయులు ౧౦ వేలమంది వాలంటీర్లు నొకసంఘపక్షమున తయారై ప్రతి మహల్లా (వీధి) లోను సంసిద్ధులై యుండవలెను. మహమ్మదీయులు వారివారి ద్వేషములను మరచిపోయి ఒకరి నొకరి ప్రేమించి మెలగినచో ఇస్లాం మతమునకు హానికలుగజేయువారల కవకాశము లభింపదు, అని షౌకతాలిగారు ౨౮ ఏప్రిల్ ౧౯౨౯ ఖిలాఫత్ దినపత్రికలో వ్రాసిరి.

మతాభిమానత్వమును అవలంబింప వలెను.

అదే పత్రికలో షౌకతాలిగారు నొక బహిరంగసభయందు దాదరు కలహములోని మరణమునకు దుఃఖమును యీక్రింది విధముగా తెల్పినటుల తెలియుచున్నది. "మహమ్మద్ దీన్ యొక్క మతాభిమానమును మనమందర మవలంబింప వలయును," ఇంతకు పూర్వము యితని పేరు యెవరికి తెలియకుండెను. యిప్పుడో ఇండియా దేశమంతటను అతని కీర్తి వ్యాపించెను. ఇచ్చటగూడ వలంటీర్లసంఖ్య హెచ్చించవలసినట్లుగా సూచించినట్లు తెలియుచున్నది.

రక్తములో పోట్లాడుచుండుటే జన్మఫలితమని తెలిపిరి. మంచిఅవకాశమున్నదనిముందుగానే తెలిపిరి.

షౌకతాలిగారు యీక్రిందివిధముగా వ్రాసిరి:

త్వరలోనే యింకాయి మహమ్మదీయులొక గొప్ప అవకాశమును యెదుర్కొనవలెను అందులకు అందఱుద్యుక్తులై యున్నారు. నేను శాంతిప్రియుడనైనప్పటికిన్ని, మహమ్మదీయుల వినాశమును చూడజాలను. నా ఆస్తి ప్రాణము, మహమ్మదీయుల శ్రేయోదాయమున కర్పింప సిద్ధుడను.

(ఖిలాఫత్, ౨౮ ఏప్రిల్ ౧౯౨౯)

"సిద్ధమైనపుడే యుద్ధమునకు పిలుపును,,

౫ మే ౧౯౨౯ ఖిలాఫత్ పత్రికలో షౌకతాలిగారు యీక్రింద విధముగా వ్రాసిరి:—

హిందువులు తక్కువవారు యెక్కువవారు వృద్ధులు యౌవనులు, అందఱు ఒకే ఆలోచనతో హిందూ దేశమునంతయు హిందూ రాజ్యము నెలకొల్పవలయునని యున్నారని నేను బహిరంగముగా చెప్పుచున్నాను.

ఇంగ్లీషువారిని బాధపెట్టి రాజ్యమును స్వీకరించి మహమ్మదీయులను అల్పసంఖ్యాకులను దుర్బలులచేసి ఇంగ్లీషువారిని వదలిపెట్టి హిందువులకు బానిసత్వము చేయించవలెనని వారి యుద్దేశ్యము.

ఈరీతిగా ౫, ౭ సంవత్సరములు గడచినతర్వాత తగుబలమును స్వీకరించి ఇంగ్లీషువారిని ఇండియా దేశమునుండి బయటికి గెంటివేయుదురు. నా రాచకీయ పద్ధతి సరియైనది. ఓపిక ధైర్యము గలిగియుండిననే గాని ఒకమతము ప్రపంచములో వృద్ధికి రాజాలదు. ఇతరుల మాటలచే ఉద్రేకమును బూనకుడు.

మీరు ఆయుధ సన్నాహులై సిద్ధముగా యున్నపుడే యుద్ధమునకు పిలుపుకు కియ్యమునకు సరియగు అవకాశమిప్పుడే వలయును

పగ తీర్చుకొనుటకు పిలుపు

షౌకతాలిగారి ఉపదేశములు అను శీర్షిక క్రింద ౫ జూన్ ఖిలాఫత్ పత్రికలో షౌకతాలిగారు యీ విధముగా వ్రాసిరి.

అడ్రెసులేని పేరుమాత్రంగల నొకలేఖ నాకు ముట్టినది ఆలేఖను ప్రచురించి నాఅభిప్రాయమును తెలిపెదను. ఇదివరకే నా అభిప్రాయమును తెలిపినాను మరల ఇప్పుడుగూడ తెలిపెదను.

లేఖ:-

గౌరవనీయులగు షౌకతాలి సాహేబు గారికి,

మీకు శాంతిచేకూరుగాక. హిందూ ముస్లిం కలహములు ముగిసినప్పటికిన్ని యింకను కొంతమంది మహమ్మదీయులను కొట్టుచున్నారు. ముస్లింలు పూరకున్నప్పటికిన్ని హిందువులు పైబడుచున్నారు. మహమ్మదీయు లెందుకు పూరకున్నారో చాలా విచారకరము.

ఎచ్చట జూచినను మహమ్మదీయులను హిందువులు కొట్టుట నాకేమియు తోచుటలేదు, ఇట్టి పరిస్థితులలో మహమ్మదీయులు లెందుకు మెదలకుండాయున్నారో నాకు గోచరించుటలేదు. బొంబాయి ముసల్మానులకు బాహుబలము లేదా అట్టిదైనచో సునమనీదులు పాడుబడుచుండ ఎందులకు పూరకనేయున్నారు.

ఇస్లాం సింహము (షౌకతాలిగారు) పగతీర్చుకొనకుండ అద్దుపడుచున్నదా; షౌకతాలిగారే అడ్డుపడుచుండినచో మసీదులు పాడగుచుండ మీరెట్లు భరించుచున్నారని వారినే అడిగెదను హిందువులు మసీదులను తగులబెట్టుచుండ మనమూరకొనగలమా ఇట్టి స్థితులలో పూరకుండుటకంటె ప్రాణములతో గోరీ లోనికి పోనదమే మేలు!

హిందువులు శాంతిమూరు లైనప్పుడు మనము ట్లు పోమరులై యుండగలము మనమతమునకు మానభంగము వినాశము హిందువులచే గలిగినపుడు మీరు శాంతిమూరులు గండు ముస్లింసోదరులు హిందువులచే గాయపడుచుండ మనమెంతకాలమోర్చుకొనగలము. కావున మీరెట్లయిన మహమ్మదీయులకు ఉద్రేకము కలిగించి హిందువులపై పగసాధింపవలెను

మీరు ఇప్పుడు వారలకు ఉద్రేకము గలిగింపనిచో హిందువులకు జయము చేకూరును, మేము కావలసిన సైన్యముతో పగతీర్చుకొనుటకు సిద్ధముగానున్నాము మీయుత్తరువుకు నిరీక్షించుచున్నాము. మాలో ఉద్రేకము గలిగించునాయకులు లేనందుకు చింతిల్లుచున్నాను

మిర్జా ఖాన్‌సాహేబు

ఖిలాఫతిస్టు

ఈ లేఖను ప్రచురించిన తర్వాత షౌకతాలిగారు తనయొక్క శాంతిప్రీతిని తెలిపెను మసీదులు తగులబడినవని మరియేవో కొన్ని అసత్యపు అనాధారపు విషయములనే ప్రతిదినము యీ ఖిలాఫత్ ప్రచురించుచునే యుండును.

(శ్రీ. పె.)

గ్రంథ విమర్శనము.

పెమ్మసాని తిమ్మనాయుడు గండికోట పుట్టిన రచయిత, గూడపల్లి రామబ్రహ్మంగారు వెలకు దొరుకు స్థలముకలేదు.

ఇది ౩౨ పుటల గ్రంథము. చారిత్రిక సంబంధమగు జీవితచరిత్ర మనవచ్చును. రామబ్రహ్మముగారు కైఫీయత్తులను, ప్రబంధములను, శాసనములను, శోధించి సమన్వయించి వ్రాసినందులకు చాల ప్రశంసనీయులు తిమ్మనాయుడు కమ్మమహాపురుషుడు ౧౬ వ శతాబ్దమందున్నవాడు. గండికోట పాలించినవాడు. ఈగండికోటను మీర్జుంలా స్వాధీనము చేసికొనెనని వ్రాసినారు.

గ్రంథకర్తగారు వ్రాయుచారిత్రిక గ్రంథములకు హైదరాబాదులో దొరకు ఉస్మాం షార్పీ చారిత్రిక గ్రంథములను Historical and descriptive sketches of Nizam's dominions అను గ్రంథమును తోడ్పడగలవు. ఈగ్రంథములో మీర్జుంలాచరిత్రకలదు.

గ్రంథకర్తగారి పరిశ్రమకు వారికి ధన్యవాదము లిచ్చువారు కమ్మచరిత్రము నేవ్రాసిన బాగుండెడిదని సూచించుచున్నాము.

గోలకొండ పత్రిక
ఆంగీరసనామ సంవత్సర శ్రావణము
శనివారము

"ఆదిద్రావిడ విద్యాసంఘము"

అకస్మాత్తుగా సి... యేర్పడినట్లుగా నాలుగు అయిదు మాసములుగా నీనగరమున ఆదిద్రావిడ విద్యాసంఘ మేర్పడినది. ఈసంఘము న స్థాపకులలో — అందు — ఆదిహిందువులలో ప్రముఖులైనవారు స్థాపించినట్లుల కానరాదు. ఎవ్వరో ఈ దేశమున కనివిని యెరుగని దేవీదయాళ్ అనువారు దీని కార్యదర్శులైనారు. ఆదిద్రావిడ పదము అరవవారినే సూచించుచున్నది. అరవము మాట్లాడు ఆదిహిందువులు మనరాష్ట్రములో లేనేలేరు. అట్టివారి బాలురకై ఉర్దూలో విద్యాభ్యాసము చేయించుచున్నారని వినుచున్నాము. ఇక ఈ దేవీదయాలు గారిని సీసంఘమునకెవరు కార్యదర్శిగా నెన్నుకొనిరో తెలియదు. ఈసంఘవిషయమై అనేక యూహాపోహలు జనులలో వ్యాపించి కలవరపెట్టుచున్నవి. అందుకొన్ని యివి.

౧. ఈ సంఘమును నెవ్వరు స్థాపించిరి
౨. స్థాపించినపుడు హాజరైన సభ్యులెవ్వరు.
౩. ఈసంఘములో ముసల్మానులే హెచ్చుగా సభ్యులని వినికరి. ఇదేమిటి ?
౪. దేవీదయాలుగారి నెవరెన్నుకొనిరి.
౫. దేవీదయాలు నౌముస్లిం అనియందురు. ఇందెంత సత్యమో మనఖుఫ్యాపోలీసువారు విచారించి చెప్పగలరు.
౬. ఈ సంస్థపక్షమున ప్రతినెలకు రూ॥ ౫౬౦ వ్యయము చేయుచున్నారని మొన్న భాగ్యరెడ్డిగారు మాకు వ్రాసినారు. ఇంతపెద్ద మొత్తము నే సాహుకారి యిచ్చుచున్నాడు.
౭. అట్టి గొప్పమొత్తముల భరించి విద్యావ్యాపకము చేయుదాతలు పూజనీయులు కాన వారి నామములను సంస్థపక్షమున పత్రికలలో నేల ప్రకటించరు.
౮. కమిటీలో సంఘ ముసల్మాను సభ్యుల పేర్లను హిందువుల పేర్లను (ఆదిహిందువుల పేర్లతో సహా) నేల పత్రికాముఖముగా ప్రచురింపరు.
౯. ఆదిహిందూ సాంఘిక సేవాసమితి యుండగా సీక్రొత్త అరవసంఘ మిందులకు
౧౦. ఇంత స్వార్థత్యాగులైన తెన యుత్తరహిందూస్థానమును వదలివచ్చి యీ హైదరాబాదులో పనిచేయుచున్న దేవీదయాలుగారి స్వీయచరిత్రను హిందువులు వినగోరుచున్నారు. కావున వారిచరిత్రను ప్రకటించుట యుచితము, ఎవరు ప్రకటింపకుండినను పోలీసు అధికారులుగాని లేక ప్రకటన శాఖవారుగాని ప్రకటింప జేయుదురని కోరుచున్నాము,
౧౧. ఈ అరవ సంస్థపక్షమున నగరమున నెన్ని జిల్లాలలో నెన్ని పాఠశాలలు కలవు.
౧౨. ఈ పాఠశాలలో ఉర్దూమాత్రమె చెప్పెదరు? లేక తెనుగు ఇంగ్లీషుకూడ కలదా ఆదిద్రావిడ అని పేర్పెట్టినందుకు ఒక్క బాలునికైన అరవము చెప్పె ఏర్పాటు ఏమైనకలదా,

దీన బావమేమి ఆయమలేశ!

గన్మీసిపార్కు ౧౩

...కునెలల పరిమితి దాటి

నేటికి ౧౦౬ దినములైనవి.

౧౩ శాలీపూరా దర్వాజదగ్గర నొకపాఠశాలలో వచ్చుబాలురకు ప్రతివానికి నెలకు ఎనిమిదణాల చొప్పున యినామిచ్చి బడికిరప్పించుచున్నారని వినుచున్నాము, ఇదినిజమా ?

యీ సంశయముల నన్నింటికి ప్రభుత్వము వారు విచారించి లోకులలో ప్రబలిన యూహాపోహములను దూరము చేయుదురని నమ్ముచున్నాము.

బయటి పత్రికల పోషకత్వము

"స్టార్" అను ఇంగ్లీషువార పత్రిక యొకటి కలదు అందు పలుమారు హిందూ ముసల్మాను ద్వేషములు పుట్టగొల్పు వ్యాసములు వ్రాయబడుచుండును అట్టి పత్రికకు ఈసంవత్సరము ౫౦౦౦ రూపాయీలు దక్షిణ మన ప్రభుత్వము వారిచే నొసగబడినది. ఇంకను కొన్ని హిందూస్థానపు ఉర్దూ పత్రికలను ప్రభుత్వ పాఠశాలలు ఇతర కచ్చేరీలు కొనుటకై సిఫారసు చేయబడినవి. ఇంకను హిందూ, టైమ్సు, ఇండియన్ స్టేట్సు ఆండ్ జమీందారీస్, వ టిపత్రికలకు ఎమైన బక్షీష్ దొరికినదో లేదో తెలియదు. మా ప్రకటన శాఖవారు స్థానిక పత్రికలకును పర స్థానిక పత్రికలకును నెంతెంత ప్రభుత్వము వారిచ్చుచున్నారో యొకపట్టిక సిద్ధముచేసి ప్రకటింతురని కోరుచున్నాము, మన ప్రకటన శాఖవారిని మేమెన్నియో యిట్టివిషయములను గురించి విచారించియుంటిమి, కాని నేటివరకొక్క ప్రశ్నకైనను జవాబియ్యలేదు మేమి తనిర్లక్ష్యమునకు కారణమేమో?!!

సరఫ్ ఖాస్ మోతెమదు గారిని తొలగించుట

నవాబు యార్జంగు బహాదరు సా॥ మోతెమద్ సర్ఫఖాసు గారిని ఉద్యోగమునుండి తొలగించుటకు ఫర్మాన్ యిచ్చియున్నారు.

వీరి ఇంటియందుండు పైరాను సర్ఫఖాసుద్యోగులను ఖాలీచేయించిరి.

వీరికాలమున జరుపబడిన తబాదిలాలన్నిటిపైని మళ్లీపునర్విచారణ జరుపవలెననియు, ఉద్యోగులకు సంబంధించిన అన్నిమిసళ్లు తెచ్చుటకు, (నవాబు సాదత్ జంగు బహాదరు సదరుల్ మహాం గారు) క్రిందియుద్యోగులకు ఆజ్ఞనిచ్చిరి.

కృతజ్ఞత

జగిత్యాల నివాసులగు శ్రీయుత వేంకటధర్మ చోక్కారావు దేశముఖు గారు గోలకొండ పత్రికకు రు. ౧౦ ల అభిమానచందా నొసంగిరి. ప్రభాపాభిమానము వహించి ఆంధ్రప్రముఖులకు ఆదర్శ ప్రాయులై, మాయుద్యమమును ప్రోత్సహించు సజ్జనులకు మాకృతజ్ఞత దెలుపుచున్నాము.

స్థానికవార్తలు

మా॥ ఘ॥ నిజాంస్టేటు రైల్వే

నిజాంస్టేటు రైల్వేలో ఆదాయము తగ్గుచున్న కారణముచే, పరమే ప్రయాణీకుల బండ్లవలన ఆదాయము తగ్గుచున్నదో, అట్టి బండ్లసంఖ్యను తగ్గింపవలసి వచ్చినందున ప్రస్తుతమున్న బండ్ల కాలనిర్ణయమును మార్పుచేసి వచ్చెను. పదవుమార్పులను జూలై ౧వ తేదినుండి ముద్రితమగు టైంటేబిల్సులో చూడవగును. కొన్ని స్టేషనులలో బండ్లనునిలుపుటలో, బొంబాయి, మద్రాసు, ఢిల్లీ కి పోవు నేరు ప్రయాణముల యందు జాగ్రత్త వహించి ప్రజలకు అందువలన యెట్టి యిక్కట్టులు కలుగకుండ జూచిరి. ౧౬ జూలై ౧తారీఖునుండి వెలువడు టైంటేబిల్సులోని కాలనిర్ణయములను వార్తాపత్రికలలో గూడ త్వరలో ప్రచురింపబడును.

నిజాంస్టేటు రైల్వే నౌకర్ల యూనియన్ సికిందరాబాదు

మా॥ ఘ॥ నిజాంస్టేటు రైల్వే నౌకర్ల యూనియన్ ఆధిపత్యమున జూ నెల ౭ తేది, సికిందరాబాదు మెట్టుగూడలో నొక సభజరిగెను.

యూనియన్ సహాయాధ్యక్షులగు పి. సుబ్బారావు గారు మాట్లాడుటలో లాలాగూడలో నివసించువారు తమగృహములను పరిశుభ్రముగా నుంచుకొనుటలేదనియు, పెంట, చెత్త మొదలగు మురికివస్తువుల నందుకు నిర్ణయింపబడిన చోట్లలో వేయుటలేదనియు, రైల్వేఅధికారుల ద్వారా తెలియవచ్చెననిరి. రైల్వే నౌకర్ల గృహములను ఇతరుల కిచ్చుచున్నట్లు తెలియుచున్నది ఇది నిజమైనచో, అట్టివారిని బాగుపరచుకొనవలయుననిరి. లాలాగూడలో కొంతమంది దుర్మార్గులు కష్టములు కలుగజేయుచున్నందున, యికను సభలన్నియు మెట్టుగూడ మైదానములో నేజరుపబడుననిరి. రైల్వే కర్మాగారములలోను, తెలుపలను, ప్రవర్తనవలన మంచిపేరు వహింపవలయుననియు, దుష్కృత్యములొనర్చువారిని కనుగొని పట్టుకొనవలయుననిరి. ట్రేడు యూనియను యాక్టులో రిజిష్టరుకాబడినది. మనయూనియన్ ప్రబలమనిరి. తగ్గునౌకర్ల కష్టములను గుర్తెరిగి ౧౬వ తేదియు జరుగనున్న సభలో వి. వి. గిరి వాల్గొందురనియు అప్పట్లో యీవిషయములు ఆలోచింపబడుననియు నుడివిరి.

కోటలింగం, అనునొక కార్మికుడు, యూనియన్ సహాయమువలన నౌకర్ల పరిస్థితులను వృద్ధిపరచుటకు నొకనూతన పద్ధతిని తెలియబరచెను. కార్మికులకీపద్ధతిలాభకరమో, ఆటిదానికి వేలయు సహాయము నొసగ్గెదనని అధ్యక్షులుగారు చెప్పిరి. యూనియన్‌కు జైయను జయజయధ్వనులతో సభముగిసెను.

విపరీత సంస్కార వాక్యారుడు

హైదరాబాదు నగరమందు వీరేశలింగము గారి శిష్యుడనని చెప్పుకొను నొక కుహానా సంస్కారికుడు. అతడు సంస్కార విషయముల గురించి వాదించునప్పుడు దగ్గరనుండు మేజాలను చేతికర్రలచే పగులగొట్టుటయేగాక నొక్కొక్కమారు ప్రతివాదుల తలలనుగూడ పగులగొట్టునా యేమి యనునట్లు కనిపించునంతటి వీరభద్రావతారమెత్తును. వీ

...శాలాధ్యక్షను గురించి పాటల వ్రాసి సమర్పించిరి. ...ప్రచురించియుండిరి. అట్టివీరు తమ ౧౦ ఏండ్ల బిడ్డకు ... గండుపిల్లకు ... చిన్నతనమున్నే వివాహము చేసినారు. ఇంతదూరము పరిప్రశ్నల చేసినతరువాత శ్రీ ...యందురా, యీని పాఠకులు కొందర మరచిపోయిరి. వీరు రెడ్డిహాస్టలులో చిరస్థాయిగా నుందువారు. వీరిపేరే పాదశేంద్రారెడ్డిగారు.

వృద్ధవరుని మరణము

గతసంవత్సరము గోలకొండ పత్రికలో, సంగిరెడ్డి యను దేశముఖుగారు, తమధర్మపత్ని ... ప్రాయమును సరకుగొనక, చేసుకొనిన వృద్ధవివాహపువార్త ప్రకటింపబడియుండెను. వారు దాదాపు మూడుమాసముల క్రిందట గతించినారని విషాదముతో వినుచున్నాము. వివాహ సమయమునందే యీపత్రికయందు వివాదములు జరుగగా, రెడ్డిగారు మిల్లోలు. వృద్ధవయస్సు వలనను రెడ్డిగారికున్న శరీర పాటవమును, ఇంద్రియ దార్ఢ్యతను జూచి చంకలెగుర వేయుచుండిరి. పాపమట్టివారిప్పుడైన కన్నులు తెరచిన బాగుండెడిది. రెడ్డిగారు ముసలితనమున ... విచదలచుకొనిన సౌఖ్యమునువిడచి, పోవవచ్చినందులకు మేము కూడ విషాదపూరితుల మైనను యొక్క నవయౌవన బాలికజీవితమును లోకమంత యు మెచ్చుకోయునుచుండ, అడవిపాలు జేసిన రెడ్డిగారి చర్య యెంతకును మరువరాకున్నది. లోకనిందనైనను సరకుసేయక పైనమస్త్రీచే నవయౌవన బాలికలకు ఘోరశిక్ష విధించు అంధ కూపమున బడద్రోయు వృద్ధపెండ్లికొడుకులు శ్రీ రెడ్డిగారి జీవితము వలన గుణపాఠమును గ్రహించెదరుగాక!

డాక్టరు బీజి మోహనలాల్ గారు

హైదరాబాదు, ఉస్మానియా వైద్యశాలా శారీరశాస్త్ర పండితుడగు డాక్టరు బిజిమోహనలాల్ గారు ఉన్నతవిద్య నభ్యసించుటకు ఇంగ్లాండు పోయియుండిరి. వారులండను విశ్వకళాశాలలో శారీర శాస్త్రమందు M. S C. పరీక్షలలో నుత్తీర్ణులైనట్లు తెలియవచ్చెను.

ఒక బ్రాహ్మణ వితంతువు పునర్వివాహము

సికింద్రాబాదు, నాలాబజారులో జయంతు నుబ్బరావుగారి గృహమున గతసోమవారం సాయంత్రము నొక బ్రాహ్మణ విధవావివాహము జరిగెను. దంపతులు ఆంధ్రస్మార్త బ్రాహ్మణులు. పెండ్లికుమారుడు కలవలపు రామశాస్త్రి, వయస్సు 33, నిజాంప్రభుత్వ పి. డబ్ల్యు. శాఖలో నౌకరి చేయుచున్నాడు. వధువు శ్రీమతి సౌభాగ్యవతి బందకవి ఆది లక్ష్మమ్మ వయస్సు ౧౮ ఈమె చిన్నతనమునందే విధవాయెను. ఏలూరు కాపురస్థుడు బందకవి సూర్యనారాయణ గారి కుమార్తె. ఈ వితంతు పునర్వివాహమును హైదరాబాదు సంస్థానములో మొదలుపుట్టిన యోగ్యుడు బుడగుట రామరావు గారు పౌరోహితులుగ నుండిరి. వీరు ౫౦ సంవత్సరముల క్రిందట నొకవితంతువును వివాహమాడిరి. పెక్కుపురుషులు, స్త్రీలు ఆవివాహమహోత్సవమున అలంకరించిరి.

కీర్తిశేషులైన డాక్టర్ యి. వేంకటరెడ్డిగారు

డాక్టర్ యి. వెంకటరెడ్డిగారు శనివారం (౮-౬-౩౭) రోజున కీర్తిశేషులైరని తెలుపుటకు మాకెంతయో చింత కలుగుచున్నది. వీరుకొద్దికాలమునుండి క్షయవ్యాధిచే బాధపడుచుండి తుదకు ఆవ్యాధికేతనే కాలధర్మము నొందిరి. వీరిఆత్మకు భగవంతుడు శాంతినొసంగుగాత.

పరిశ్రామిక శాలలు

(౯ వ సంచిక తరువాయి)

ఇప్పుడు యీసంస్థానములో అగ్గిపెట్టెలుచేయు కర్మాగారములు రెండున్నవి. నాలుగు సంవత్సరములక్రింద వాడుచుండిన అగ్గిపెట్టెలన్నియు పైట నుండి దిగుమతి అగుచుండినవి. ౧౯౩౫ం వసలీలు రులో వాడుచుండు అగ్గిపెట్టెలలో నాల్గవవంతు యీ ఫ్యాక్టరీలు తయారగుచున్నవి. కొద్దికాలములోనే సగము వాడుచున్నారు. స్వీడను దేశపు పోటీవలన కూడ అగ్గిపెట్టెల వ్యాపారము క్షీణించలేదు. ఈపరిశ్రమ ప్రజలవలనే జరుగుచున్నప్పటికిన్ని ప్రభుత్వము వారు సర్వవిధముల సహాయ మచుచున్నారు.

పై కనుబరచిన విషయములవలన ప్రజాపరిశ్రమలను ప్రభుత్వము వారు గమనించుచున్నారని యు అందుకుగాను సహాయము చేయవలసిన చోట సహాయపడుచున్నారని యు తేలినది ప్రతి విషయములోను కర్మాగారములను స్థాపించవలెననిన ప్రభుత్వము వారికి వలనుకాదు ముఖ్యముగా చేయదగినటువంటి పరిస్థితులలోనే ప్రభుత్వము వారు చేయిచేసుకొందురు. పరిశ్రమకర్మాగారముల స్థాపించుటకు ప్రజలనే ప్రోత్సహింపవలెను. పరిశ్రమకర్మాగారముల స్థాపింప నుద్యమించువారలకు ప్రభుత్వము వారు సహాయ మొనరింతురు. హైదరాబాదు వ్యాపారపరిస్థితులకు మంచిస్థలం. రైల్వేలకు వసతులున్నవి. పరిశ్రమల నెలకొల్పుటకు వలసిన పరికరములన్నియు గలవు. అదియునుగాక వీర్లకు ఆదాయి పన్ను యుండదు. దిగుమతివస్తువుల మీద నూటికి ౫ రూపాయలు విధింపబడును.

బ్రిటిషిన్యా చట్టం ప్రకారం ఎగుమతి దిగుమతి వస్తువుల పైన ౧౦౦ కి రూ ౫ లు సుంకము విధింపబడుచుండెను. ఇప్పుడు బ్రిటిషు ఇండియా ప్రభుత్వము వారితో సలహాపడి దిగుమతియగు వస్తువులపైనను తయారుచేయబడి ఎగుమతిచేయు వస్తువులపైనను సుంకమును తొలగించుటకు ఆలోచించియున్నారు. ఇదివరకు హైదరాబాదు పట్టణములో విధించిన పన్నును యువుడు తొలగించిరి.

పెట్టుబడిదార్లు నూతన పరిశ్రమలకై కట్టడముల నిర్మించుటకై కావలసిన వసతుల యందు లోపములేకుండుటకై ప్రభుత్వమువారు హైదరాబాదు పట్టణములో నొకవిశాలస్థలమును సముపార్జించిరి. ఇచ్చోటుకు మంచిరస్తాలు గలవు. యంత్రములకు కావలసిన విద్యుచ్ఛక్తి పొందనేర్పాట్లు గలవు. పనియుకట్టినటువంటి పనియు కట్టనటువంటి నీటివసతులును, రైల్వేపక్కనమండుటకు తగు నేర్పాట్లును గావించబడినవి.

గొప్పపరిశ్రమ కర్మాగారములకును, స్వల్పపరిశ్రమ కర్మాగారములకును, అప్పులనిచ్చుటకు గాను ప్రభుత్వము వారు ఇండస్ట్రియల్ ట్రస్టుఫండు నొకదానిని స్థాపించిరి. పరిశ్రమలకు ప్రభుత్వము వారు తోడ్పడెదరనుటకు నిదియొక నిదర్శనము. వాణిజ్య, పరిశ్రమ శాఖాధికారి నివేదిక కోటి పరిశ్రమలకుగాను ఎంతద్రవ్యమునిచ్చిన పట్టికవలన నూతనపరిశ్రమ కర్మాగారముల స్థాపించువారలకు సరియైన జామీనుమీదనే అప్పిచ్చెదరని తేటతెల్లమగును. ప్రజాశక్తి హైదరాబాదులో లేదు. పెట్టుబడిదార్లు తమదృష్టిని పరిశ్రమ అభివృద్ధియందు ప్రసరించి మారకపు వ్యాపారము వలన అధికలాభము పొందువారు. తక్కువలాభముల కపేక్షించినచో హైదరాబాదునందలి పరిశ్రమ లత్యున్నత దశనొందును.

ప్రకటన శాఖాధికారి.

హెచ్. ఇ. హెచ్. నిజాం స్టేటు రైల్వే
ప్రకటన

వికారాబాదు బీదరు నూతనరైలు మార్గము తెరచుట.

వికారాబాదు బీదరు నూతనరైలు మార్గములో ఈక్రింద తెలుపబడిన స్టేషనులు, వాటికెదురుగా నుదహరించిన పద్ధతుల ప్రకారము, లోకలు మరియు త్రూగూడ్సు బుక్కింగు, ౧౯౩౭ సం॥ జూన్ నెల ౧౫ తేది నుండి తెరువబడును.

స్టేషను పేరు.	జరుపబడు ట్రాఫిక్ వివరము.
ఖానాపూర్ (నిజాం)	జీవజంతువులు, క్యారేజిలు, మోటారుకార్లు తప్ప, ప్రతిబంధకి ౫౦ మణుగులు.
* హాలబర్గా	డిటో
సిద్దేశ్వర్	డిటో
* ఖల్కి	తూనికలో ఏమి నిర్ణయములేదు. క్యారేజిలు, మోటారుకార్లు బుక్కుచేయబడవు.
కల్గపూరు	జీవజంతువులు, క్యారేజిలు, మోటారుకార్లు, తప్ప ప్రతిబండికి ౫౦ మణుగులు.
* ముర్కిగ్	డిటో
బెల్లాకొర్గా	డిటో
* ఉద్గీర్ (నిజాం)	తూనికలో ఏమినిర్ణయము లేదు. క్యారేజిలు, మోటారుకార్లు బుక్కు చేయబడవు

* ఇదివరలో ప్రకటించిన ప్రకారము లోకలు బుకింగుకు యీస్టేషనులు తెరువబడియుండెను.

(డి. బి ఇన్‌స్పెక్టరు అనుమతిని)

చీఫ్ కమ్మర్షియల్ మ్యానేజరు, ఆఫీసు. సికింద్రాబాదు. ౯- జూన్ ౧౯౩౭ } చీఫ్ కమ్మర్షియల్ & చీఫ్ ట్రాన్స్పోర్టు మన్ సూపరింటెండెంటు.

మహారాష్ట్వాడీ వార్తలు

హిందువుల నవమాన పఱచు వేషములు

"నిజాంవిజయ" నుండి

ఉస్మాన్ నగరము

ఈగ్రామపు పూర్వపు పేరు "సార్వాడ" ఇటీవల మన ప్రభువు రాణిపేరు దీనికిపెట్టిరి. ఇది కందహారు తాలూకాలో చేరినది. పీర్లపండుగలలో వేషములు వేయవద్దని హుకుము అయినప్పటికి, ఇక్కడ వేషముల వేసిరి. ఏది వేషము? హిందూదేవాలయ సంబంధమైన పల్లకీసేవ యొక్క ప్రహసనము! ఈప్రహసనము చాలమందికి ఖేద కరముగానుండెను. పోలీసుఅధికారులు చూచుచు ఊరకుండిరి. ఏమిబందోబస్తు చేయలేదు. ప్రదివిచారణీయము.

ఓంజా నాగనాథ్

ఇచ్చటి పోలీసు సబ్ ఇన్స్పెక్టరు; అహమద్ మహమూదు సాహెబును పంతుగనాడు జబ్బార్ ఖాన్, మదారుసాబ్ అనువారు కట్టితో మోదిరి వ్యవహారము జరుగుచున్నది

ఉస్మానాబాద్

ఏడ్శీ తుల్జాపురము దారిలో నొకటి గ్రామమునుండి యెడ్లబండిలో నొకబ్రాహ్మణ కుటుంబము తుల్జాపురము వెళ్లుచుండెను దారిలో ఎదురుగుండ మోటారుబస్సు వచ్చినందున ఎడ్లుబెదరి బండిని రోడ్డుమీదనుంచిక్రిందకొక గుంటలోనికి ఈడ్చుకొని పోయెను. 3 యువకులకు బలమైన గాయము తగిలినవి. ఒకస్త్రీ వెంటనే చనిపోయినది. ఈమోటారుబస్సు హిమాయతుసాగర్ సర్వీసుది. గాయపడిన వారిని వైద్యశాలకు గొనిపోవు ఉదారబుద్ధి నైన మోటారు డ్రైవరు చూపలేదు.

అందూరు

తుల్జాపూర్ తాలూకాలోని ఈగ్రామపురైతులనుండి రబ్బీకిస్తు సమయమున నాల్గవభాగము మాఫీఅయిన పురాన (ఖరీఫు) కిస్తుపైకమును కూడ పటేలు పట్వారీలు వసూలు చేసుకున్నారు. ఈవిషయమున పై అధికారులు విచారణ జరిపి న్యాయము చేయుట ఉచితము.

మానవత్

గంగాస్నానమునకు కొండుభట్లు ఆజ్ఞ

భారతములపైన పంచునామా

ఈప్రాంతములలో వ్యవసాయికులలో "పోళా" అను పండుగ చేసికొనెదరు. ఈసందర్భమున హనుమంతుని దేవాలయమునకు సున్నమువేసి రంగు పూసిరి. ఇదియొక ఘోరదుష్కార్యముగా భావించి, కొత్త సబిన్స్పెక్టరు పంచనామా చేసి రిపోర్టు ఉమూరెమజహబికి పంపించెను. యింతను దానిపైనేమియు జరిగినట్లు లేదు.

ఇచ్చట రామదయాళ్ అంకోలకరు అనువారిబంగ్లామీదికి సబిన్స్పెక్టరు పోయిచూచి అచ్చటనున్న భారతరామాయణ భాగవతముల . విషయమునను గోడలకంటించి యుండిన ఉపదేశవాక్యముల విషయమునను పంచునామా చేసి ఇక్కడ పురాణము చెప్పుటకును భజనచేయుటకును అజ్ఞఎవరిచ్చిరి- అని విచారించిరి. "గంగా స్నానమునకు కొండుభట్లు అజ్ఞ" ఎందుకుఅని బహుశః వారుజవాబుచెప్పిరి. తరువాత ఈవిషయమున సదరుకు రిపోర్టు చేసినారట!

ఈగ్రామములోని హిందూవీధిలోపలి యొక భావిలో నుండి ఒక మెహతరు (పాకీవాడు) నీళ్లతోడుకొనగా, గ్రామస్థులు ఆభావినుండి నీళ్లుతెచ్చుకొనుటమానుకొన్నారు!

ఔరంగాబాదనుండి యొకఆదిహిందువు బాగుగా చదువుకొనిన యువకుడుయిచ్చటికివచ్చి ఇచ్చటి ఆదిహిందువులకు పరిశుభ్రత, విద్య, అడవాండ్లకితరులతో సంబంధము కలుగకుండ చూచుట. పరస్పరము కలుగు వివాదములు కులపంచాయితీల ద్వారా పరిష్కరించుకొనుట. మొదలగు విషయములను బోధించుచున్నాడు ఇతనియొక్క ప్రశంసనీయమగు కార్యము.

కంబళ్, ఉస్మానాబాదు, నాందేడు, పర్భని మున్నగుచోట్ల క్రీ॥ శే. పండిత కేశవరావుగారి మరణమునుగూర్చి ఆర్యసమాజముల పక్షమున దుఃఖప్రదర్శక సభలు జరిగినవి.

జింతూరు, వసా, వాలుహూరు, హింగోలీ, అనుచోట్ల పీర్లపండుగలలో తురకలు తమలో తాము కొట్టుకొనిరి.

చిల్లీపనివాండ్రు

శాంటియాగో జూన్:—

చిల్లీలో పనివాండ్రు అసంతృప్తులయి రన్నమాట అసత్యమట నూతన ప్రభుత్వము సీనారు డావిల్లానాయకత్వమున ఏర్పడెను నితడే ప్రధానామాత్యుడు కర్నలు గ్రోవుగారు రక్షణమంత్రి ఇతని జననీ జనకులు విదేశవ్యక్తులు విప్లవోద్దేశ్యములు నితనియందుసహజముగ గన్పించుచుండెను నూతనపరిపాలనమునకు నితడే జ్యోతిగనున్నాడు గ్రోవుగారు చిల్లీవైమానికదళమున అధికారప్రముఖులలోనొకరు

కార్యక్రమము

శ్రీమంతులపై పన్నులను విధించెదరు. వ్యవసాయము లేకుండ పడియున్న భూమిని ప్రభుత్వము వశపరచుకొనును. వీనివలన పనిలేనివారికి జీవనోపాధిని కల్పించిన వారగుచున్నారు. బ్యాంకులు ముఖ్యపరిశ్రమలు ప్రభుత్వమువారి పరము చేయబడినది. విస్తారముగా నైట్రేటును తయారు చేయుచున్న కొసాకు కంపెనీనికూడ ప్రభుత్వమువారు తక్షణము స్వాధీనము చేసికొనెదరు.

బెంగాలు ఆర్డినెన్సు అరెస్టులు

రంగపూరు, జూన్ 6 —

కాలేజీలో నాల్గవతరగతి విద్యార్థి హీరేంద్రనాథ గుప్త గారను, వీరేశ్వరఘటకు గారును బెంగాలు ఆర్డినెన్సు క్రింద అరెస్టు చేయబడిరి

కర్మిగాం గౌరవ మేజిస్ట్రేటు రివాల్వరు అపహరింపబడిన సందర్భమున ఇచట కాలేజీవిద్యార్థి జగదీశ చంద్ర చక్రవర్తిని అరెస్టుచేసిరి

చిటగాంగు, జూన్ 6: —

పరిసర గ్రామములు హాలిపాహారువందు పోలీసు వారొకయింటిని సోదా చూచి ఒకరివాల్వరు, 6 తోటాలు, "బెంగాలీ యువకులకు" "శక్తిసాధన" అను రెండుగ్రంధములు లాగికొనిరి 9 వ తరగతి విద్యార్థి ఇందుభూషణదత్తును అరెస్టుచేసిరి.

రివాల్వరు తుపాకి దొరకుట

ఢక్కా, జూన్ 6:—

బాక్సిబజారులో నొకయింటిని పోలీసులు సోదాచూచి, 6 గుండ్లుకారు రివాల్వరును ఒక నాటు తుపాకిని లాగికొనిరి. ఇంటియజమాని హరిపాదదేవును అరెస్టు చేసిరి ఇతరయిండ్లను కొన్నింటిని సోదా చూచిరి,

కలకత్తా, జూన్ 6: —

రివాల్వరుబాంబులకొరకు ఉత్తరమధ్య విభాగమందు చాల యిండ్లను పోలీసులు సోదా చూచిరి.

డగ్లసుహత్యా కేసు

మిద్నపూరు, జూన్ 6:—

డగ్లసు హత్యకేసులో అరెస్టయిన ప్రద్యోతకుమారుని విచారణ 8వ తేది నుండి ఆరంభమగును. ట్రిబ్యునలునకు అలిపూరు మేజిస్ట్రేటు అధ్యక్షుడు

ఇంగ్లాండు అయిర్లాండు ప్రభుత్వముల ప్రతినిధుల సంభాషణలు

థామసు, హెయిల్షంగార్లు డబ్లినుకెళ్లి డివాలెరాగారు మున్నగువారితో సంభాషించుట

లండను, జూను 7:—

బ్రిటిషు ప్రభుత్వము అధినివేశనముల కార్యదర్శి థామసుగారును యుద్ధకార్యాలయ మంత్రి హెయిల్షం ప్రభువుగారును రాత్రి యంతయును ప్రయాణముచేసి నేడు ఉదయమున 5-40 గంటలకు కింగ్సుటవును చేరిరి. వారు డివాలెరాగారితోను న్యాయశాఖా మంత్రితోను 90 నిముషములసేపు మాటలాడిరి. వారందరును కలసి భుజించిరి. బ్రిటిషు ప్రతినిధులను చూచుటకు పెక్కు వేలమంది ప్రజలు ప్రభుత్వమందిరముల వెలుపల చాలసేపు నిలచియుండిరి. జయధ్వనులు లేవుగాని చాలమంది ఫొటుగ్రాఫరులు వారిఛాయాపటములను తీసిరి.

"నేడు ఉదయమున ఒకగంటసేపు ప్రారంభ సంభాషణలు జరిగినవి. 10 వ తేదీ శుక్రవారం నాడు లండనులో మరల సంభాషణలు జరుగును." అని ఐర్లండు దొరతనమువారు ప్రకటించిరి.

10 వ తేదీని మెక్డానల్డుగారు డివెలరాగారితో సంభాషించెదరు. మెక్డానల్డుగారు లాసీమతు నుండి లండనుకు వచ్చిరి. కంటి పైకట్టును తీసివేసిరి. కాని యింకను కంటబాధ పూర్తిగాపోలేదని తెలిసిరి.

బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధులు అధికారరీత్యా అయిర్లండుకు వచ్చి పెక్కు సంవత్సరములైనందున యిపుడు థామసు హెయిల్షంగార్లను పంపుటలో దొరతనమువారు ప్రశంసనీయముగా పనిచేసిరి. అనిఐర్లాను ప్రజలు సంతసించుచున్నారు.

ప్రమాణపు బిల్లునుగూర్చి రేపు సెనటులో చర్చ జరుగవలసి యుండెను. కాని ప్రస్తుతము రాయబారములు జరుగుచుండుటచే రేపు చర్చ జరుగదని తెలియుచున్నది.

కాంగ్రెసుతో రాజీ చేసుకొనవలెను

ఆర్డినెన్సులు ముగియులోపున బ్రిటిషు మంత్రులలో ఆండ్రూసుగారి ప్రబోధము

లండను జూన్ 7:—

ఈ వారము ఇండియా వ్యవహారముల గూర్చి యోచించిన చాల ముఖ్యమైనది బ్రిటిషు మంత్రి వర్గమువారు తరుచు సమావేశమై ఐర్లాండు, లానేను సభల వ్యవహారము గూర్చియే గాక ఇండియా వ్యవహారము గూర్చి కూడ తీవ్రముగ యోచించుచున్నారు.

ఈ విషయమున సి, యఫ్. ఆండ్రూసుగారిని క్రీస్తు ప్రతినిధి సంపర్శింపగ వారిట్లు దెలిపిరి.

"భారతదేశము తరఫున నేను చెప్పవలసిన దంతయు చెప్పితిని. ఆర్డినెన్సులు యీ నెలాఖరుతో అంతమొందునుగావున యీ లోపున రాజీ ప్రయత్నములు చేయకున్నచో యింక కొన్ని నెలలవరకు అవకాశముండదు. కావున సర్ శామ్యూలు హోరుగారితో నేను దీర్ఘకాలము సంప్రతించి నపుడు కాంగ్రెసుతో సంధి చేసుకొనకున్నచో చాల ప్రమాదము గలదని నొక్కి చెప్పి యుంటిని. ఇపుడు కాలము వృధాచేయ రాదని నచ్చచెప్పితిని.

బాధ్యతాయుత కేంద్రప్రభుత్వమును స్థాపించుబిల్లు నవంబరులో పార్లమెంటునందు ప్రవేశపెట్టి పూర్తిచట్టము ప్రవేశపెట్టుట పదాదివరకు వాయిదా వేయకుండ మానవలెనని కోరితిని.

ప్రధాన మంత్రిగారితో లాసీమతునందు గత వారము సంప్రతించితిననియు, ప్రధానికి అంతయు సవిస్తరముగ దెలిపితినని మాత్రము చెప్పగలననిరి.

ఆండ్రూసుగారు కొంతకాలము ఇంగ్లాండులో నుండి పిదప జనీవాకు, అమెరికాకు పోదలంచిరి. ఇంగ్లాండులో నుండునపుడు క్రైస్తవచర్చి నాయకులకు భారతదేశ పరిస్థితులగూర్చి విపులముగ బోధచేయ నున్నారు.

మతాధికుల ప్రయత్నము

మతాధికులందరు గలసి ఇండియాలో నిర్బంధవిధానము మాని సఖ్యతగా వ్యవహారములు జరుపవలెనని బ్రిటిషు ప్రభుత్వమువారికి నచ్చజెప్ప యత్నించెదరని తెలియుచున్నది అట్టిసఖ్యత చేకూరు సూచన లేమయిన గలవా యని ఆండ్రూసుగారి నడుగ, ఏమియు ఆశ లిప్పటికి అగుపడలేదని తెలియుచున్నది. ఇంగ్లండులోను ఇండియాలోను జనబాహుళ్యమునకు భారత దేశము నందలి నిజపరిస్థితులు తెలియనందున అధికారులు ఇండియాలో యిష్టము వచ్చినరీతి చరించుటకు వీలగుచున్నది.

వేరొకవార్త

గతమాసము ఇంగ్లాండునకు చేరినది మొదలు సి. యఫ్. ఆండ్రూసుగారు హోర్, లాంకీ మక్డొనాల్డుగార్లతో సంప్రతించి హిందూదేశమునందు మంచితనముమీద శాంతిని నెలకొల్పబడిన దని ముచ్చటించిరని తెలియుచున్నది మరియు ఆర్డినెన్సులు అంతరించకమునుపే మంచితనముమీద శాంతిని నెలకొల్పుటకై రాయబారములు జరుపబడవలెనని ఆండ్రూస్‌గారు సూచించుచున్నారు కేంద్రమునందు బాధ్యతయున్న, రాష్ట్రీయ స్వాతంత్రియమున్న యేర్పాటు చేయబడిన నూతన సంస్కరణ చట్టముగూర్చి వెంటనే ఆలోచించవలయునినియు సదరు చట్టము నవంబరు నెలలో పార్లమెంటులో ప్రవేశపెట్టవలయు ననియు ఆండ్రూసుగారు నొక్కి వక్కాణించినట్లు తెలియుచున్నది.

గాంధిమహాత్ముడు తనకుగల సందర్శనముల హక్కును వదలుకొన గోరుట

శ్రీమతి మీరాబాయిగారు మహాత్ముని చూచుటకు ఉద్యోగులు అనుమతి నియ్యకపోవుటయే దీనికి కారణము

అహమ్మదాబాదు, జూన్ 7:—

"నేను వారమున కొకసారి బంధుమిత్రులను చూచుటకు మీరు నాకు అనుమతి నిచ్చియున్నారుగాని మీరాబెనుగారు నన్ను చూచుటకు మీరు అనుమతి నియ్యకపోయినచో నేనాహక్కును వదలుకొందును" అని మహాత్ముడు దొరతనమువారికి వ్రాసెను. ఈ సుద్యోశర

శ్రీయుతవల్లభాయ్ పటేలుగారు

శ్రీయుత వల్లభాయి పటేలుగారు ఇంగ్లాండునకు జేరిరి.

ఫాదరు ఎల్విన్‌గారు ఇంగ్లాండుప్రయాణమును రద్దుపరుచుకొనుట

దొరతనమువారు పాసుపోర్టులో ఎల్విన్‌గారు తిరిగి వచ్చుట కవకాశ మియ్యకపోవుట

బొంబాయి, జూన్ 7.—

ఫాదరు ఎల్విన్‌గారు కొన్ని నెలలు పాటు ఇంగ్లాండులో నుండకోరి స్టీమరువారితో యేర్పాటుచేసికొని 8-6-1935వరకును మరల స్వదేశమునకు పాసుపోర్టును అమలులో పెట్టవలెనని ఉద్యోగులను కోరిరి. వారు 1547-1932 వరకు మాత్రమే పాసుపోర్టు నిచ్చిరి. అనగా నిప్పటికి ఎల్విన్‌గారు యింగ్లాండు చేరరు. కాని మరల రాజాలరు. దీనిని గూర్చి పాసుపోర్టు ఉద్యోగుల నడుగగా ఉన్నతోద్యోగులటుల నాజ్ఞాపించిరని వారు తెలిపినందున ఎల్విన్‌గారు ప్రయాణమును మానివేసిరి.

సత్యాగ్రహాశ్రమ చరిత్ర

అహమ్మదాబాదు సత్యాగ్రహాశ్రమ చరిత్రను మహాత్ముడే స్వయముగ వ్రాయుచున్నాడని తెలిసినది.

విడుదల జోస్యము

మహాత్ముని త్వరలోనే విడుదల చేసెదరని కొంతమంది జ్యోతిష్యులు తెలిపిన భావిసూచనలు పత్రికలలో ప్రకటింపబడుటచే ఆవార్తలను మహాత్ముడు చదివి నవ్వుకొనెను. తన విడుదలను గూర్చిన ఆలోచన మహాత్మునకు కొంతమాత్రమును లేదని తెలిసినది.

బొంబాయిలో మతకలహములు

అక్కడక్కడ హిందువులును మహమ్మదీయులును కొట్టుకొనుచుండుట

ఒక హిందువు మరణించెను

బొంబాయి జూన్ 7:—

అక్కడక్కడ హిందువులును మహమ్మదీయులును గొట్టుకొనుచుండినను నేడు బొంబాయినగరమున స్థితి యిదివరకుకంటె బాగుపడినది రాకపోకలు యథాప్రకారముగా జరుగు చున్నవి అబ్దుల్‌రహిమాన్ వీధిక అవల నొకహిందువును పొడువబడెను అతడు ఆసుపత్రికి గొనిపోబడెను ఇటీవల కలహములు జరిగిన తావులయందు తప్ప తక్కిన అన్నిచోట్ల దుకాణములు తెరవబడియున్నవి గాల్బదేవియందలి స్వదేశీ బజారు తెరవబడియున్నది కాని దావాబజారు మంగళదాను మార్కెట్టు ముఖ్యమైన యితర గుడ్డల బజారులు మూయబడియున్నవి. ఒక మిలిటరి మోటారు గక్కురోడ్డు భేండీబజారులవంటి బజారులలో గస్తి దిరుగుచున్నవి

హిందూమాంస విక్రేతను ముసల్మాను చంపుట

లాహోరు, జూన్ 6:—

ఈశ్వరదాసు అను హిందూమాంస విక్రేతను గోవల్మండిలో వజీపాలిషా అను ముసల్మాను చెప్పులు కుట్టువాడు కత్తితో పొడిచి చంపెను వాడుపనిచెపనత త్పుతరల

కవానికి 2 1/2 అణా బాకీ యుండెనట దాని న డుగుటకు వచ్చి ఈశ్వరదాసును డబ్బిమ్మని కేటా యింపుచేయగా ఈశ్వరదాసు దుర్భాషలాడెనట. అంతట ముసల్మాను కత్తి తీసి హిందువును పొడి చెను. ఒకహిందూ యువకుడు వెంటబడి తురక వానిని పట్టుకొనెను.

బొంబాయి అల్లరులు

20 మంది గాయపడుట 40 అరెస్టులు

బొంబాయి, జూన్ 6;—

హిందూ ముసల్మాను కలహమునకు సంబం ధించి, 20 మంది యాదినం గాయపడిరి. వారు ఆసుపత్రిలో పడియున్నారు.

40 మంది అరెస్టు చేయబడిరి.

144వ సెక్షను ప్రయోగము

ఊరేగింపులను, సభలను, పతాకోత్సవముల ను ఇత్యాది సకల ప్రదర్శనములను నిషేధించు చు 144వ సెక్షన్ క్రింద ఉత్తరువు మరి రెండు నెలలకు పొడిగింపబడినది.

నామశూద్రులకు ముసల్మానులకు కొట్లాట

జెస్సూరు, జూన్ 6;—

కాళియా పోలీసుస్టేషను అధికారమునకు లో బడి ప్రాంతములో నామశూద్రులకును ముసల్మా నులకును కలహము సంప్రాప్తమైనది. పలువురకు దెబ్బలు తగిలినవి. నామశూద్రులు హిందుని మ్నజాతులకు చెందినవారు. ఏదో చేప విక్రయ ముమీద కొట్లాట ప్రారంభ మాయెను. సాయు ధపోలీసు సిబ్బందితో డిప్యూటి సూపర్నెంటు అచ్చటికి వెళ్లినాడు.

జెయిలులోతుపాకులుకాల్చుట

ఒక ఖైదీ మరణము

ఫతేపూరు జెయిలులో అల్లరి

అలహాబాదు, జూన్ 7,—

పయనీరు పత్రికకు ఫతేపూరు వార్త యిట్లు తెలుపుచున్నది,— ఫతేపూరునందున్న జిల్లా జె యిలులో 5వ తేదీ సాయంకాలము పెద్ద అల్లరి జరిగినందున, జెయిలు అధికారులు తుపాకులు కాల్పవలసివచ్చెను. కొందరు ఖైదీలు జెయిలు ఉద్యోగులను కొట్టి వాల దౌర్జన్యము చేసినందు న, అధికారులు తుపాకులు కాల్పవలసివచ్చెను. ఒకఖైదీ చనిపోయెను. ఇతరులు యొక్క, వగ గా యపడిరి. కొందరు ప్రాణాపాయస్థితియందున్నా రు. త్వరలో అల్లరి శాంతించెను. అల్లరికి కార ణము తెలియదు.

కాశీలో"అస్పృశ్యుల" హడావుడి

ఒక ఆదిహిందువునకు దెబ్బతగులుట

దేవాలయ ప్రవేశమును ప్రస్తుతము

విరమించుట

కాశీ, జూన్ 6 —

సం॥ రా॥ ఆదిహిందూ సమావేశ నిర్వాహ [illegible] లో నొకనికి [illegible] దెబ్బతగిలెను. [illegible]

కత్తులతో కొట్టిరని అతడనుచున్నాడు. పురసౌధ మున వీరి సభ జరిగెను. అల్లరిని సద్దుబాటై అతడు షేర్వానీని బయటికి లాగికొని రాగా వెనుకనుం డి దెబ్బ సంప్రాప్తమాయెను. అల్లరికి కారణం సభకు వచ్చియున్న హిందూవర్ణజులు తమయొడ ఉపన్యాసకులు చేసిన ఆరోపణలకు ప్రత్యుత్తర మీయగోరిరి. అధ్యక్షుడు వీలుగాదనెను.

హాలు నిండియుండెను. కాని సభకు హాజరైన అస్పృశ్యుల పట్టికలో 60మందికి పైనలేరు. కాశీకి బయటనుండి వచ్చిన అస్పృశ్యులు 13 గురు మాత్రమే.

నిమ్నజాతులకు ప్రత్యేక నియోజకవర్గములు కావలెనని బ్రిటిషు ప్రధానామాత్యునకు విజ్ఞాప న బంపనిశ్చయించిరి. సార్వభౌముని జన్మదిన మున వారి నభినందించి చిరాయురారోగ్యముల కై ప్రార్థించిరి. సభను చెడగొట్టజూచిన వారిని నిందించిరి. విశ్వనాథ దేవాలయ ప్రవేశమున ప్రస్తుతము విరమించిరి.

ఆంగ్లో ఐరిషు రాయబారములు

లండన్, జూన్ 2 —

బ్రిటిషు ప్రభుత్వమువారు ఐర్లండుతో రాయబారము లను సల్పుటకు నిశ్చయించినట్లుల తెలియుచున్నది. ఆంగ్లో ఐరిషు ప్రభుత్వముల కిరువురకును ఏర్పడిన ప్రతిష్టంభనమును గూర్చి ఐరిషు ఫ్రీస్టేటుపై కమిషనరు మలాంగ్రీగారును బ్రిటి షు ప్రభుత్వమువారును గతవారము సంప్రదించిరి. థామసు గారి ప్రకటనమునకు ముందేనే ఇది జరిగెనట. గురువార మునాడు మలాంగ్రీగారు డబ్లిను కేగి తనకును బ్రిటిషు ప్రభు త్వమునకు జరిగిన చర్చ నంతను శుక్రవారము డివెలరా మం త్రివర్గముతో చర్చించెను. డబ్లినులో ఆంగ్లో ఐరిషు సమిష్టిస భను సల్పుటకు ఐరిషు ప్రభుత్వమువారు బ్రిటిషు ప్రభుత్వము నకు మలాంగ్రీగారిద్వారా ఆహ్వానము నంపిరి. ఇతడు శనివా రము లండనుకు తిరిగివచ్చెను. అంత్య రాయబారముల నిమి త్తము ఈ సమిష్టి సభ నేర్పాటు చేసిరట. అంత్య రాయబా రములు లండనులో డబ్లిను రాయబారములు ముగిసిన పిదప జరుగునట. అట్టి రాయబారములు జరుగుట నేడు సాధ్యమ గునేని డివెలరాగారు లండను కేగుట పడునట.

శని ఆదివారములనాడు డబ్లిను లండనుకు నిరంతరము టెలిఫోనువార్తలు జరుగుచుండెను.

ఐర్లండును గూర్చి చర్చించు బ్రిటిషుమంత్రి సంఘము వారు ఆదివారము ౧౦ డౌనింగు వీధిలో సమావేశమై అసా యంకాలమే డబ్లినుకు ఇద్దరు బ్రిటిషు మంత్రులను పంపుట కేర్పాటు చేసిరి.

నిన్న నెవిల్లీ చాంబర్లేనుగారు లండనుకు తిరిగి వచ్చిరి. నేటి మంత్రివర్గ సభకు ఆయనకొనుటకు లార్డ్ మత్తునుం డ మస్దోనాల్డుగారు నేటియుదయము లండను చేరెను. యుద్ధ కాలము బ్రిటిషు మంత్రివర్గము సగల సమావేశమగును. అపు డు వారు హెయిల్షాం ప్రభువు డబ్లినునుండి తిరిగివచ్చినవర వారితో డబ్లినులో జరిగిన సంగతులను చర్చించెదరు. ఐరిషు ఫ్రీస్టేటు హైకమీషనరు మలాంగ్రీగారు థామసు హెయిల్షాం ప్రభునితో డబ్లిను కేగెను.

తాను ఐర్లండును నిండు ఆశతో తిరిగివచ్చితిని తన గు ర్తించి వెలిలుచున్నాడనియు కామన్సు సభలో ప్రకటించి [illegible] ఎక్కువగా చెప్పజాలననియు థామసుగారు ప యాణమయిన మరిపిద రామసుగారు డివెలరాగారి ఆ హ్వానము నంగీకరించుట అందరకును ఆశ్చర్యమును కల్గిం చెను.

ఉభయపక్షములు డివెలరాగారు ఒకమెట్టు దిగిరని తలం చుచున్నారు ఈ ఏర్పాటును కాన్సర్వేటివులు ఆమోదించిరి.

కొన్ని బ్రిటిషు పత్రికలు డబ్లినుకు వచ్చిరేని వారి తో [illegible] డివెలరాగారు శిల్ప సాధులో చెప్పినట్లు [illegible] అందరును గుర్తించవలసి యున్నదనుచున్నారు. లండ నుకపోయి మాత్రము [illegible] చర్చింపజాలననెను.

థామసు, హెయిల్షాం ప్రభువు నేడు డబ్లినుకు బయలుదే రి రేపటి కొన్నిగంటల కాగినట్లు ఆ సాయంకాలమే లం డను తిరిగివచ్చెదరు. డివెలరాగారు లండనుకు [illegible] [illegible]

అట్లాంటిసమావేశముగూర్చి

ఐర్లండు ఇంగ్లండు రాయబారములు

డివెలరాగారితో చర్చించుటకుగాను

డబ్లినుకు వెళ్లుటకు థామసుగారుసమ్మతించుట

లండను, జూన్ 9;—

"బటానా సభనుగూర్చి యిర్లాండు అయిర్లం డు దేశములవారికి ప్రస్తుతమేర్పడిన యిబ్బందు ల విషయమున చర్చించుటకు డబ్లినుకు రావలె నని డివెలరాగారు తంతిమూలమున ఆహ్వానిం చిరి. నేనును హెయిల్షాము ప్రభువుగారును నేను రాత్రి బయలుదేరి డబ్లినుకు వెళ్లుచున్నాము. అటుపిమ్మట డివెలరాగారు లండనుకువచ్చి యీ నెల10వ తేదినుండియిచటచర్చించుటకుసమ్మతిం చిరి. అని థామసుగారుపార్లమెంటుసభలో తెలిపిరి.

డివెలరాగారును థామసుగారును వివేకము తో సమాధాన పడగలుగు నేడల దేశీయు లం దరును మనఃపూర్వకముగా వీరి నిద్దరిని అభినం దించెదరు అని లాన్సుబరీగారు నుడివిరి.

"దీనిని గూర్చి చర్చించుటకు బ్రిటను దొర తనమువారు మొదటినుండియును సంసిద్ధులుగా చేయుచున్నారు. కాని యింతవరకును అయిర్లండు దొరతనమువారు బ్రిటను దొరతనమువారితో నాలోచింపకుండనే పనిచేయుచుండిరి. వివేకము నకును సరళతకును విజయము కలుగవలెనుగాన ప్రస్తుతే యీ విషయమును గూర్చి సభ్యులెవ్వరు ను చర్చింపవలదని నేను విన్నవించుచున్నాను" అని థామసుగారు నుడివిరి.

అయిర్లండు హైకమిషనరు 4వ తేది శనివార ము నాడును నిన్నను థామసుగారితో సంభాషిం చిరి. అటుపిమ్మట మంత్రివర్గమువారు సమావేశ మై ఆహ్వానమునకు సమ్మతింపవలెనని తీర్మానిం చిరి. ఆసభకు బాల్డువినగారు హేయిలు షాగా రును గూడ వచ్చిరి.

REG No N 45

RegNo.M.2185

గోలకొండ పత్రిక
త్రూపుబజారు హైద్రాబాదు దక్కన్.
సంవత్సరపు చందా
రు. ౩—౦—౦
అర్ధ ,, ౧—౮—౦
ఒక ప్రతి ౦—౧—౪

Dt. Deccan, published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad and Edited by K. Balakrishna Reddy